
TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
సోమవారం ఏప్రిల్ 29,2024




## ఆర్టీసీ కార్మికులకు ఊరట




2

## గర్వం దించాలంటూ గర్వంగా మాట్లాడితే ఎలా కేసీఆర్ సారూ?



**అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ :**
అవే మాటలు. పదేళ్లుగా చెప్పిందే చెప్పి.. ప్రజలునో అంటూ చేతిలో ఉన్న అధికారాన్ని తీసేసి.. ప్రతిపక్షంలో కూర్చోబెట్టిన తర్వాత కూడా గులాబీ బాస్ కు వాస్తవాలు అర్థం కావట్లేదా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. తన మాట తీరు.. తన వ్యవహారశైలి విషయంలో తెలంగాణ ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్న విషయాన్ని కేసీఆర్ ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదన్న మాట వినిపిస్తోంది. ఇటీవల ఒక టీవీ చానల్ లో నాలుగు గంటల పాటు ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంలోనూ తన గురించి గొప్పలు చెప్పుకోవటం కనిపిస్తుంది.తెలంగాణ ప్రజలు ఏం కోరుకున్నా కోరుకోకున్నా.. తమను పాలించే వారు ఒద్దికతో.. అహంకారం అన్నది దగ్గరకు రానివ్వకుండా చూసుకోవాలన్న ఆకాంక్ష తరచూ వ్యక్తమవుతుంటుందికానీ.. ఆ విషయాన్ని గులాబీ బాస్ కేసీఆర్ కానీ.. చిన్నబాస్ కేటీఆర్ కానీ గుర్తించినట్లుగా కనిపించదు. తన మాటలతో అదే పనిగా ఆడిపోసుకునే కేసీఆర్.. మాటలు విని విని తెలంగాణ ప్రజలు ఇప్పుడు కొత్త మాటల్ని వినాలని భావిస్తున్నారు. అయితే.. ఆ విషయాన్ని గమనించిన తండ్రీ కొడుకులు అదే పనిగా రేవంత్ సర్కారుపై నిప్పులు మిగతా 2పేజీలో

## ముమ్మాటికీ రిఫరెండమే!



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు, ఎండిపోయిన రిజర్వాయర్లను కేసీఆర్ మా ప్రభుత్వానికి వారసత్వంగా అందించారు. 2014లో ఏడాదికి రూ.ఆరువేల కోట్లు అప్పుల కింద తిరిగి చెల్లిస్తే.. ఇప్పుడు నెలకు రూ.ఏడువేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి.కాళేశ్వరం ప్రాజెక్టులో సమస్య వచ్చిందని 2021లోనే గుర్తించినా ఆనాటి భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. 2023 సెప్టెంబరులో మేడిగడ్డ కుంగింది. డిసెంబరు 7 వరకు కేసీఆరే సీఎంగా ఉన్నారు కదా. అప్పుడే కుంగిన పిల్లర్లను తొలగించి ఎందుకు మరమ్మతులు చేయలేదు? మేం రాగానే విచారణకు ఆదేశించి నిపుణుల కమిటీని నియమించాం. మిగతా 2పేజీలో

## టీడీపీ కూటమికి జగన్ స్ట్రోక్




**అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ :**
ఉచిత హామీలు అన్నవి వేలం పాట మాదిరిగా మారిపోతున్న వేళ ఇది. వారు ఒకటి అంటే మరో పార్టీ వారు కాదు నాలుగు అనడం ఆ మీదట వారు పది అంటే ఇరవై అనడం ఇలా ఉచితాలలో అనుచితా లను చూడకుండా పెంచుకుంటూ పోతున్నారు. అయితే హామీలు ఇచ్చేటపుడు వాటిని తీర్చే నిబద్ధత ఉండాలి.అలాగే రాష్ట్ర ఖజానా పరిస్థితి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇవన్నీ పక్కన పెడితే అయిదేళ్ల పాటు తాను చెప్పిన హామీలను తుచ తప్పకుండా అమలు చేసిన ఘనతను వైఎస్ జగన్ సాధించారు. బహుశా ఇది దేశంలోనే ఎక్కడా లేని చూడని వ్యవహారంగానే భావించాలి.ఆయన 2019లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేసి చూపించారు. ఎన్నికల వేళ మరిన్ని కొత్త తాయిలాలతో జగన్ ముందుకు వస్తారు అనుకుంటే ఆయన అందరికీ షాక్ ఇచ్చారు. తాను అమలు చేసుకున్న నవరత్నాల పథకాలకే ప్లస్ అని మరింత నగదును యాడ్ చేశారు తప్ప కొత్త వాటి జోలికి ఎక్కడా పోలేదు. అంతే కాదు తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ అంటూ ఊదరగొడుతున్న వేళ దానికి ఏ మాత్రం టెంప్ట్ కాలేదు. నిజానికి అలా చూస్తే కనుక టీడీపీ హామీలకు రెట్టింపు జగన్ ఇవ్వాలి. అలా ఇస్తారనే ఆంతా అనుకున్నారు ఆఖరుకు టీడీపీ కూడా అనుకుంది. జగన్ మాట ఇస్తే తప్పరన్నది జనంలోనే కాదు విపక్షంలోనూ ఉన్న భావన.అందుకే ఆయన ఏ భారీ హామీని ఇచ్చి జనాలను తిప్పుకుంటారో అని భావించింది. కానీ అసలు అలా జరగలేదు. ఆయన తాను ఏమి అనుకున్నారో అదే చెప్పారు. ఏది చేయగలను అనుకున్నారో అదే హామీగా ఇచ్చారు. అయిదేళ్ల పాటు ప్రభుత్వాన్ని మోసిన ఒక ప్రభుత్వ అధినేతగా ఖజానా కష్టాలు తెలిసిన వ్యక్తిగా జగన్ ఇంత మాత్రమే చేయగలం, ఇవే కనుక హామీలుగా ఇస్తే భరించగలం అని అనుకున్నారు. అంతే కాదు ఆయన వీటిని కచ్చితంగా చేయగలమని అనుకున్నాకే ఎన్నికల మ్యానిఫేస్టోలో పెట్టారు .ఇక్కడ ఆయన నమ్మింది మిగతా 2పేజీలో

## అబద్ధాలే కాంగ్రెస్ గ్యారంటీ
### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజం



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
అబద్ధాలే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అన్నట్లుగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేస్తారనడం ఈ దశాబ్దంలోనే అతిపెద్ద అబద్ధమని ఎద్దేవా చేశారు. ఆయన పార్టీ ఎప్పుడో ఇటలీ కాంగ్రెస్‌గా మారిందన్నారు. మిగతా 2పేజీలో

## భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల రద్దు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
భాజపా తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చడం తోపాటు రిజర్వేషన్లు రద్దు చేస్తుందని హైదరాబాద్ పార్లమెంటు మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఆదివారం సాయంత్రం చార్మినార్ నియోజకవర్గంలోని మొఘల్‌పురలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు .'సర్కారు విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పిన వారిని ప్రధాని మోదీ ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ఎన్‌ఆర్‌సీ, ఎన్‌పీఆర్, సీఏఏ చట్టాలు అమల్లోకి తెచ్చి ముస్లింలను అణచివేయాలని మిగతా 2పేజీలో

## విభజన హామీలపై జవాబు చెప్పాకే మోదీ తెలంగాణకు రావాలి: రేవంత్‌రెడ్డి



2

## భాజపాను గెలిపించే పనిలో భారాస



**అక్షరవిజేత,తెలంగాణబ్యూరో**
భాజపా, భారాస ప్రజలను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నాయని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఆదివారం మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా అమీన్‌పూర్ పురపాలక పరిధిలో ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భాజపాను గెలిపించడానికి భారాస పని చేస్తోందన్నారు. మిగతా 2పేజీలో

విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

# అబద్ధాలే కాంగ్రెస్ గ్యారంటీ

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజం

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో : అబద్ధాలే కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అన్నట్లుగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ సీఎం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేస్తారనడం ఈ దశాబ్దంలోనే అతిపెద్ద అబద్ధమని ఎద్దేవా చేశారు. ఆయన పార్టీ ఎప్పుడో ఇటలీ కాంగ్రెస్‌గా మారిందన్నారు. భాజపా కార్యాలయంలో ఆయన ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శ్రుతి, కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులు ఎన్.వి.సుభాష్, రాణిరుద్రమ తదితరులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దిగజారి చౌకబారు ప్రకటనలు చేస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రమాణాలు.. సవాళ్లు.. ప్రతి సవాళ్లతో ప్రజలకు న్యాయం జరగదని, సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాదరణ, స్పందన లేకపోవడంతో ఆ పార్టీ కొత్త నాటకాలకు తెరతీసిందన్నారు. తెలంగాణలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల రిజర్వేషన్లపై చర్చకు సిద్ధమా? అని కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. ఏ ప్రాతిపదికన సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారో చర్చకు రావాలన్నారు.'ఆరు గ్యారంటీలు అమలు చేయలేని రేవంత్‌రెడ్డికి ఏం చెప్పి ఓట్లు అడగాలో దిక్కు తోచడంలేదు. హామీలు అమలు చేయలేకుంటే ఆయన గద్దె దిగాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒకటి రెండు సీట్లకే పరిమితం కాబోతోంది. అత్యధిక స్థానాల్లో భాజపా గెలవబోతోంది. దీన్ని తట్టుకోలేకే రేవంత్ విష ప్రచారం చేస్తున్నారు. తప్పుడు హామీలు, రిజర్వేషన్ల రద్దు అంటూ ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్నారు. సిద్దిపేటలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రసంగాన్ని మార్ఫింగ్ చేసి కాంగ్రెస్ దుష్ప్రచారానికి తెరలేపింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. భాజపా ఒక కుటుంబం లేదా వ్యక్తుల కోసం పనిచేయదని ప్రజలకు తెలుసు. భాజపా రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ పదేపదే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారన్నది కాంగ్రెస్ కుయుక్తి. ఆ పార్టీ మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చి.. బీసీ రిజర్వేషన్లలో కోత విధించింది. బీసీలకు విద్య, ఉద్యోగావకాశాల్లో గండికొట్టింది. బీసీ రిజర్వేషన్లపై భాజపాను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు. కేంద్ర మంత్రివర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అత్యధిక మంత్రి పదవులు ఇచ్చిన ఘనత భాజపాదే. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో భాజపా పని చేస్తోంది. తెలంగాణలో భాజపాతోనే బీసీలకు రిజర్వేషన్ల పరంగా న్యాయం జరుగుతోంది. ఎన్నికల్లో భాజపాను ఆదరించాలి' అని కిషన్‌రెడ్డి కోరారు.

# భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల రద్దు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో : ఆదివారం సాయంత్రం చార్మినార్ నియోజకవర్గంలోని మొఘల్‌పురలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. 'సర్కారు విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పిన వారిని ప్రధాని మోదీ ఏళ్ల తరబడి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ఎన్ఆర్‌సీ, ఎన్‌పీఆర్, సీఏఏ చట్టాలు అమల్లోకి తెచ్చి ముస్లింలను అణచివేయాలని చూస్తున్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వస్తే ఎవరి మతాచారాల ప్రకారం వారి పిల్లలకు పెళ్లిళ్లు చేయడం కుదరదు. ప్రత్యేక వివాహ చట్టం ప్రకారమే చేయాల్సిన పరిస్థితి వస్తుంది. భాజపా ప్రభుత్వ హయాంలో దేశంలో నిరుద్యోగం, పేదరికం, ద్రవ్యోల్బణం పెరిగాయని దుయ్యబట్టారు. ఓ యూనివర్సిటీలో ఓ విద్యార్థి జవాబు పత్రాన్ని జై శ్రీరాం అనే పదంతో నింపితే 50 శాతం మార్కులతో పాస్ చేశారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో భాజపాతోపాటు ఇతర పార్టీలకు రూ.వేల కోట్ల విరాళాలు అందాయి. మజ్లిస్ పార్టీ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు' అని పేర్కొన్నారు. విభజన హామీలపై జవాబు చెప్పాకే మోదీ తెలంగాణకు రావాలి: రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ పదేళ్ల పాలనలో తెలంగాణకు నిధులు, పరిశ్రమలు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

# ఆర్టీసీ కార్మికులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో : రుణపరపతి సహకార సంఘం(సీసీఎస్)లో దాచుకున్న పొదుపు సొమ్మును వెనక్కి తీసుకునేందుకు మూడున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న వేలమంది ఆర్టీసీ కార్మికులకు త్వరలోనే ఊరట లభించనుంది. ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించి చెల్లింపులు ప్రారంభించాలని సీసీఎస్ నిర్ణయించింది. వారం రోజుల్లోపే ఈ ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందని సీసీఎస్ వర్గాల సమాచారం.

### 50 వేల నుంచి 31 వేల మంది

టీఎస్‌ఆర్టీసీలోని ఉద్యోగులు, కార్మికులు కలిసి రుణపరపతి సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నెలనెలా వేతనంలోంచి కొంత సొమ్మును సీసీఎస్‌లో పొదుపు చేసుకుంటారు. అవసరం వచ్చినప్పుడు తక్కువ వడ్డీతో రుణం తీసుకుంటారు. సభ్యత్వం రద్దు చేసుకున్నప్పుడు లేదా ఉద్యోగ విరమణ పొందినప్పుడు వారి సొమ్మంతా వడ్డీతో కలిపి వెనక్కి వస్తుంది. ఈ సొమ్మును ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం వాడేసుకుంది. దీంతో 2020 అక్టోబరు నుంచి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. గతంలో సీసీఎస్‌లో 51 వేల మంది సభ్యులు ఉంటే.. ఇప్పుడు ఆ సంఖ్య 31 వేలకే పరిమితమైంది.

# గర్వం దించాలంటూ గర్వంగా మాట్లాడితే ఎలా కేసీఆర్ సారూ?

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ : అయితే.. ఆ విషయాన్ని గమనించిన తండ్రీ కొడుకులు అదే పనిగా రేవంత్ సర్కారుపై నిప్పులు చెరుగుతున్నారు. లేని ఆరోపణలు సంధిస్తున్నారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరి కేవలం నాలుగు నెలలు మాత్రమే అయ్యిందన్న వాస్తవాన్ని విస్మరిస్తున్నారు. తాము పదేళ్లుపవర్ లో ఉన్నప్పటికీ.. తాము ఇచ్చిన హామీల్లో కొన్నింటిని పదేళ్లలో ముట్టుకోలేదన్న కౌంటర్ పలువురి నోటి నుంచి వినిపిస్తోంది.కేజీ టు పీజీ ఉచిత విద్య మొదలు ఎన్నో హామీల్ని తమ పదేళ్ల పాలనలో ప్రజలు అందించలేదన్న విషయాన్ని గులాబీ బాస్ మర్చిపోవచ్చు కానీ ప్రజలు మర్చిపోరు కదా? ఆ విషయాన్ని వదిలేసి.. పవర్ లోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అద్భుతాల్ని క్రియేట్ చేయాలని ఆశించటం అత్యాశే అవుతుంది. పదేళ్ల సుదీర్ఘ కాలంలోనే పూర్తి కాని ఎన్నికల హామీలు.. నాలుగు నెలలు మాత్రమే వయసున్న రేవంత్ సర్కారు చేసేయాలన్న ఆశ అత్యావే అవుతుంది. సర్కారుకు గర్వం పెరిగిందని.. దాన్ని తగ్గించాలని ప్రజలకు విన్నవించుకుంటున్నారు కేసీఆర్.అధికారం చేతిలో లేని వేళలోనూ.. కేసీఆర్ లో అహంకారం తగ్గలేదన్నట్లుగా ఆయన మాటలు ఉంటున్నాయన్న విమర్శ వినిపిస్తోంది. అందుకే.. తన తీరును మార్చుకోవాల్సిన అవసరం కేసీఆర్ కు ఉంది. తెలంగాణ భగ్గుమంటోందని.. బోర్లు ఎండిపోతున్నాయని.. ట్యాంకర్లు వస్తున్నట్లుగా చెబుతున్న కేసీఆర్.. తన పాలనలోనూ ఇవన్నీ ఉన్నాయన్న సత్యాన్ని ఎందుకు మిస్ అవుతున్నారు? గతంలో ఇలాంటి సమస్యలు రాయాలంటే పెద్ద కష్టంగా ఉండేది. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్న విషయాన్ని జర్నలిస్టులు సైతం ఒప్పుకుంటున్నారు.అందుకే.. ఈ సమస్యల్ని పెద్దవిగా చూపిస్తున్నరని అంటున్నారు. హరీశ్ విషయానికే వస్తే. ఈ మధ్యన ఆయన సవాలు విసరటం.. రాజీనామా లేఖను గన్ పార్కు వద్ద మేధావులకు ఇచ్చే ఎపిసోడ్ నడిపించారు. నిజానికి రేవంత్ సర్కారు కాకుండా కేసీఆర్ సర్కారు ఉంటే.. ఆ లేఖను పట్టుకొని గన్ పార్కుకు వచ్చే ముచ్చట కూడా ఉండేది కాదు. ఇంటి దగ్గరే హౌస్ అరెస్టు చేసేసి.. ఇంట్లో నుంచి అడుగు బయటకు పెట్టనిచ్చే వారు కాదు. రేవంత్ సర్కారు అనుసరిస్తున్న ప్రజాస్వామ్య పద్ధతుల్ని అవకాశంగా మలుచుకొని విరుచుకుపడుతున్న వేళ.. కేసీఆర్ మాటల్లో అహంకారం.. గర్వమే తప్పించి.. ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్న సోయి కనిపించట్లేదన్న మాట వినిపిస్తోంది. రేవంత్ సర్కారుపై గర్వం లాంటి ముద్రలు వేసే ముందు.. తనపై ఉన్న ముద్రల గురించి కేసీఆర్ ఫోకస్ పెడితే మంచిదంటున్నారు.

# టీడీపీ కూటమికి జగన్ స్ట్రోక్

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఎడిటర్ అనిల్ కుమార్ : అందుకే ఆయన ఏ భారీ హామీని ఇచ్చి జనాలను తిప్పుకుంటారో అని భావించింది. కానీ అసలు అలా జరగలేదు. ఆయన తాను ఏమి అనుకున్నారో అదే చెప్పారు. ఏది చేయగలను అనుకున్నారో అదే హామీగా ఇచ్చారు. అయిదేళ్ల పాటు ప్రభుత్వాన్ని మోసిన ఒక ప్రభుత్వ అధినేతగా ఖజానా కష్టాలు తెలిసిన వ్యక్తిగా జగన్ ఇంత మాత్రమే చేయగలం, ఇవే కనుక హామీలుగా ఇస్తే భరించగలం అని అనుకున్నారు. అంతే కాదు ఆయన వీటిని కచ్చితంగా చేయగలమని అనుకున్నాకే ఎన్నికల మ్యానిఫేస్టోలో పెట్టారు.ఇక్కడ ఆయన నమ్మింది తనను, తనను నమ్ముకున్న ప్రజలను. అయిదేళ్ళ పాటు తాను అమలు చేసిన పథకాలను అనుభవిస్తున్న జనాలు కళ్ల ముందు ఉన్నారు. వారికి ఈ పథకాల కొనసాగింపు కావాల లేక అలవి కానీ హామీలను ఇచ్చే విపక్ష కూటమి కావాలా అని తేల్చుకోమని జనానికే పరీక్ష పెట్టారు. తాను మాత్రం సాహసంగా ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు. దానికి కారణం ఏంటి అంటే ఏపీలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. జగన్ తానే చెప్పినట్లుగా ప్రస్తుతం ఇస్తున్న పథకాలకే డెబ్బై వేల కోట్ల రూపాయల దాకా ఖర్చు అవుతుంది. అదే చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలకు కచ్చితంగా లక్షా నలభై వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అన్ని నిధులు అయితే లేవు. మరో వైపు చూస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చని చరిత్ర బాబుకు ఉంది. అందుకే బాబుకు జనంలో విశ్వసనీయత లేదు అన్నది జగన్ ధీమా. అదే ఆయన మేమంతా సిద్ధం సభలలో పదే పదే చెబుతూ వచ్చారు. అలాగే తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాను అన్నది జగన్ బ్రాండ్. ఆ బ్రాండ్ పోకుండా ఉండేందుకు తన క్రెడిబిలిటీ కాపాడుకునేందుకు ఈ విధంగా చేశారు.అని అంటున్నారు. నిజానికి చూస్తే రైతు రుణ మాఫీ డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ వంటి రెండు పెద్ద హామీలు జగన్ ఇస్తారు అని చాలా కాలంగా ప్రచారం సాగింది అవి కనుక ఇచ్చి ఉంటే ఖజానాకు కొంప కొల్లేరు అయి ఉండేది అని అంటున్నారు. లక్షల కోట్లు వాటికే ఖర్చు చేయాల్సి వచ్చేది. అందుకే అన్నీ ఆలోచించే జగన్ వాటి జోలికి పోలేదు అని అంటున్నారు. ఇక్కడ జగన్ మరో మాట చెప్పారు. తాము మెల్లగా అన్ని వర్గాలకు కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నామని అన్నారు. లేని పోనివి చెప్పడం చేయలేమని అన్నారు. అయితే జగన్ నుంచి ఈ తరహా మ్యానిఫేస్టో వస్తుందని ఊహించని టీడీపీ పెద్దలు ముందే తొందర పడి సూపర్ సిక్స్ అని ప్రకటించేసి జనంలోకి వెళ్ళిపోయారు. అవి నిజంగా గుది బండ లాంటివే అంటున్నారు. ఇక్కడ జగన్ ది తెలివైన ఎత్తుగడ అని కూడా ఉంటున్నారు. వైసీపీని జనాలు తప్పకుండా నమ్మి గెలిపిస్తారు. ఒక వేళ కాదు అనుకున్నా చంద్రబాబు గద్దెనెక్కిన మరుక్షణం తీర్చలేని అలవి కానీ హామీలుగా అవి మిగులుతారని ఆయన నెలల వ్యవధిలోనే అన్ పాపులర్ అవుతారు అని ముందర కాళ్లకు బంధం వేసినట్లుగానే జగన్ తన మ్యనిఫేస్టోని తయారు చేసి పెట్టారు అని అంటున్నారు. మొత్తంగా చూస్తే చాలా నీట్ గా డీసెంట్ గా జగన్ మ్యానిఫేస్టోని జనం ముందుచారు అని అంటున్నారు. దీంతో ఎవరు హామీలు అమలు చేయగలరో ఎవరు అర చేతిలో వైకుంఠం చూపిస్తారో జనాలే తేల్చుకోవాలన్నది జగన్ మార్క్ స్ట్రాటజీ. మరి జగన్ వ్యూహం తెలియక తొందరపడిన బాబు అండ్ కో సూపర్ సిక్స్ తో అడ్డంగా దొరికేసింది అని అంటున్నారు అయినా ఇక్కడితో ఆగుతారా మరింత మసాలా వండి ఇంకా కొత్త హామీలతో జనం ముందుకు వస్తారా వస్తే వాటిని జనాలు నమ్ముతారా అన్నది కూడా చూడాల్సి ఉంది.

# ముమ్మాటికీ రిఫరెండమే!

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో : కాళేశ్వరం ప్రాజెక్టులో సమస్య వచ్చిందని 2021లోనే గుర్తించినా ఆనాటి భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. 2023 సెప్టెంబరులో మేడిగడ్డ కుంగింది. డిసెంబరు 7 వరకు కేసీఆరే సీఎంగా ఉన్నారు కదా. అప్పుడే కుంగిన పిల్లర్లను తొలగించి ఎందుకు మరమ్మతులు చేయలేదు? మేం రాగానే విచారణకు ఆదేశించి నిపుణుల కమిటీని నియమించాం. కేసీఆర్‌లాగే మేం కూడా చేస్తే కూలిపోతుంది. మేడిగడ్డ అనేది కాళేశ్వరం ప్రాజెక్టుకు వెన్నెముకలాంటిది. మనిషికి వెన్నుపూస దెబ్బతిన్నాక కాళ్లు, చేతులున్నాపనిచేయగలరా? మేడిగడ్డలో నీరుంటే అన్నారంలో, అక్కడి నుంచి సుందిళ్లలో ఎత్తిపోయాలి. మేడిగడ్డలో నీరు ఆపడానికి లేదు. కేసీఆర్ వితండవాదంతో ప్రజలను తికమకపెడుతున్నారు. 'ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు, ఎండిపోయిన రిజర్వాయర్లను కేసీఆర్ మా ప్రభుత్వానికి వారసత్వంగా అందించారు. 2014లో ఏడాదికి రూ.ఆరువేల కోట్లు అప్పుల కింద తిరిగి చెల్లిస్తే.. ఇప్పుడు నెలకు రూ.ఏడువేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి. మేం వచ్చాక నాలుగు నెలల్లోనే అప్పులకు రూ.26 వేల కోట్లు చెల్లించాం. దుబారాను తగ్గించి నిధులను జాగ్రత్తగా వినియోగించడం, ఆదాయం పెంపు చర్యలు తీసుకోవడం వల్ల ఇప్పటికే ప్రతి నెలా రూ.500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ఆదాయం పెరిగింది" అని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.50 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు, నివాసానికి విలాసవంతమైన భవనాలు, కావాల్సిన వారికి కాంట్రాక్టు విలువను భారీగా పెంచి రూ.లక్ష పనిని రూ.10 లక్షలు చేయడం.. ఇలా అనేక రకాలుగా భారాస హయాంలో ఖజానాపై భారం మోపి భారీగా అప్పులు చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీల్లో ఐదు అమలు చేశామని, ఆగస్టు 15లోగా రైతుకు రుణమాఫీ చేసి తీరతామని 'ఈనాడు-ఈటీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్‌ను స్థాపించి వందేళ్లు అయిన సందర్భంగా రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు ఉండాలనుకునేవారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. తాము అధికారం చేపట్టిన కొన్ని నెలలకే లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చిందని, ఈ స్వల్పకాలంలో తాము అద్భుతాలు సృష్టించకపోయినా తప్పులు చేయలేదని, ప్రజలను నిరాశపర్చలేదని చెప్పారు. ఐదేళ్లు పాలించేందుకు ప్రజలు తీర్పు ఇస్తే మొదటి వంద రోజుల్లోనే గ్యారంటీల అమలుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నమ్మకంతోనే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు ముమ్మాటికీ రిఫరెండంగానే భావించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. మోదీని దించాలా ఉంచాలా అనేదానిపైనే ప్రస్తుత ఎన్నికలు జరుగుతున్నాయని.. తెలంగాణలో పోటీ కాంగ్రెస్‌కు, భాజపాకు మధ్యనేనని స్పష్టం చేశారు. బలహీన అభ్యర్థులను నిలిపి కొన్ని నియోజకవర్గాల్లో భాజపా విజయానికి భారాస ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# భాజపాను గెలిపించే పనిలో భారాస

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో : భాజపా, భారాస ప్రజలను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నాయని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. ఆదివారం మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా అమీన్‌పూర్ పురపాలక పరిధిలో ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భాజపాను గెలిపించడానికి భారాస పని చేస్తోందన్నారు. మెదక్‌కు సంబంధం లేని భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఇక్కడ గెలిచేందుకు రూ.వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. ఆయన వద్ద డబ్బులు తీసుకున్నా.. ఓటు మాత్రం కాంగ్రెస్‌కే ఓటేయాలని పేర్కొన్నారు. అంతకు ముందు అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారాస కౌన్సిలర్లు మల్లేశం, యూసఫ్‌ఖాన్ కాంగ్రెస్‌లో చేరగా.. మంత్రి కండువా వేసి ఆహ్వానించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల, బీరంగూడ ఆలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం ఏప్రిల్ 29,2024
హైదరాబాద్

# మార్నింగ్ వాకింగ్ లో కూడా ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు



అక్షర విజేత పెబ్బేర్

నాగర్ కర్నూల్,పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని పిజేపి గ్రాండ్ లో మార్నింగ్ వాకింగ్ ప్రచారంలో పాల్గొని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరిస్తూ మోదీ ని మరో సారి ప్రధాన మంత్రి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి వెయించి గెలిపించగలరు అని కోరడం జరిగింది కార్యక్రమంలో పెబ్బేరు బిజెపి నాయకులు గౌని వేమారెడ్డి, నరసింహనాయుడు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బిజెపి పార్టీలో యువకులు చేరికలు...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన 30 మందికి పైగా యువకులు పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో పేట బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం మళ్లీ ప్రధాని మోది కావడం ఖాయం యువకులు మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి:-గోటి కార్ కిషన్ జి



అక్షరవిజేత మంథని ప్రతినిధి :-

పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన కుటుంబంగా వెంకటస్వామి కాక కుటుంబ సేవలు నియోజకవర్గానికి ఎంతో అవసరము యువ నాయకుడు విద్యావంతుడు వంశీ ఇప్పటికీ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా అందించి ముందుకు నడుస్తున్న యువకుడు ప్రజల బాధల్లో కష్టాల్లో కాక కుటుంబం ఈ నియోజకవర్గానికి సేవ చేయాలన్న తలంపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముందుకు వచ్చిన వంశీకృష్ణను బీసీ వర్గాలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన జిల్లా ప్రధాన కార్యదర్శి గోటి కార్ కిషన్ జి విజ్ఞప్తి చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజల ఆశీస్సులు పొందుతారని కిషన్జీ పేర్కొన్నారు, వంశీకృష్ణ 3 లక్షల మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,వారితోపాటు డివిజన్ అధ్యక్షులు రవితేజ గౌడ్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ముత్తారం మండల అధ్యక్షులు కుమారస్వామి రామగిరి మండల అధ్యక్షులు బండారి సదానందం, కమాన్పూర్ మండల అధ్యక్షులు గుంజపడుగు రవి జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ యాదవ్ జిల్లా కార్యదర్శి సురేష్ , సెంటర్నరీ కాలనీ రవికుమార్ లు ఉన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమి అయ్యాయి?

## బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి సూటి ప్రశ్న.

## ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడుగుతారు.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బాన్సువాడ నియోజకవర్గంలోని మోస్రా, చందూరు, వర్ని మండల కేంద్రాలలో శనివారం రాత్రి జరిగిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లలో జహీరాబాద్ బారాస పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ తో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న భా పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మండల, గ్రామాల, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు.

***ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ...***

బారాస ప్రభుత్వంలో కేసీఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు అడిగిన పనులన్నీ మంజూరు చేశాను, నిధులను కేటాయించాను బాన్సువాడ నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.మోస్రా, చందూరు లను నూతనంగా మండలాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల వద్దకు పాలన తీసుకురావడం జరిగినట్లు పోచారం వెల్లడించారుమోస్రా మండల కేంద్రం ప్రధాన రహదారిని రూ. 8 కోట్లతో నాలుగు వరసలుగా విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు పోచారం వివరించారు.బాన్సువాడ నియోజకవర్గంలో రైతులు పుష్కలంగా పంటలు పండించి మంచిగా బతకాలని ఎప్పుడూ ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని పోచారం ఈ సందర్భంగా గుర్తు చేశారు.యాసంగి పంట అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి నీళ్ళు వృదాగా పోకుండా కాపాడాను. వచ్చే వానాకాలం పంటకు జూన్ నెలలోనే నీళ్ళు విడుదల చేయించడం జరుగుతుందని అందరూ వరి నాట్లు ముందుగానే వేసుకోవాలని రైతులకు సూచించారు.బాన్సువాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించుకున్న పేద లబ్ధిదారులకు బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు లబ్ధిదారులకు ఇప్పించడం జరిగిందని,ప్రభుత్వం మారిన తరువాత పెండింగ్ లో ఉన్న రూ. 26 కోట్ల బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మంత్రిని కోరితే ఆయన అంగీకరించారు. తరువాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆ మంత్రి దగ్గరకు వెళ్ళి బిల్లులు ఇవ్వొద్దని అడ్డుపడుతున్నారని పోచారం ఆరోపించారు.బారాస ప్రభుత్వంలో రూ. 400 కోట్ల బిల్లులు ఇప్పించాను. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 30 కోట్ల బిల్లులను ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఇక్కడ ఉన్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా బిల్లులు ఆపుతున్నారని పోచారం ఆరోపించారు.తనను నమ్ముకుని పేదలు అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నారు. వారి బాధ తాను చూడలేను చూడలేను అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల లోపు బిల్లులు రాకపోతే మే 13 ఓటింగ్ తరువాత లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తానని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.అయినా ప్రభుత్వం స్పందించక బిల్లులు ఇయ్యకపోతే అమరణ నిరాహారదీక్ష చేస్తాను, అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనుకకు రాను అంటూ ఆయన హెచ్చరించారు.పాలిచ్చే బర్రెకు గడ్డి వెయ్యాలి కాని గొడ్డు బర్రెకు కాదు. అదేవిధంగా పని చేసే వారికే ఓటు వేయాలి. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిండు. కానీ ఇంతవరకు హామీలు అమలు కాలేదు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మీకు అందితే అందరూ కాంగ్రెస్ కే ఓటు వేయండి. లేకపోతే బుద్ధి చెప్పండి అంటూ పోచారం పిలుపునిచ్చారు.రైతుబంధు ఎకరాకు రూ. 15,000,కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు.అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు.డిసెంబర్ 9న ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఇప్పటి వరకు లేదు. 200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, లేదు. రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నాడు. ఎక్కడా లేదు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో ప్రస్తుతం ఉన్న లక్షా నూటపదహార్లతో పాటుగా తులం బంగారం ఇస్తామన్నారు. ఒక్క ఆడబిడ్డకు కూడా ఇవ్వలేదు.ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. హామీలు ఇచ్చి మోసం చేసిన రేవంత్ రెడ్డికి ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలి.

లేదు.2014 లో తెలంగాణ రాష్ట్రంలో బారస పార్టీ, కేంద్రంలో బిజెపి ఒకేసారి అధికారంలోకి వచ్చాయి. గత పదేళ్ళలో రైతుల కోసం బిజెపి ఏం చేసింది, యువకులు, వృద్ధులు మహిళల కోసం ఏం చేసిందో చెప్పాలి.రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాం,

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం, నల్లధనం వెనక్కి తెస్తానని మోడీ చెప్పారు. పదేళ్లు అయింది ఏమీ లేదు.మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. పదేళ్ళు ఎంపీగా గా పనిచేసి ఇప్పుడు భాజపా అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ ఏ పని చేయలేదు. అందుకే ఓటుతో బుద్ధి చెప్పాలి అంటూ బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు.అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీగా గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా అభివృద్ధిని మార్చాలంటూ, వీరికి ఓటు ఎందుకు వేయాలంటూ పోచారం ప్రశ్నించారు.ఏ పని చేయని వాళ్ళకు ఎందుకు ఓటు వెయ్యాలి.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తో నడిచిన వ్యక్తి అనీల్ కుమార్ మే 13 న జరిగే ఓటింగ్ లో అందరూ కారు గుర్తుపై ఓటు వేసి భరోసా పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ గారు మాట్లాడుతూ...**

ఎంపీగా గా అవకాశం ఇవ్వండి, మీకు సేవ చేస్తాను.మీ గొంతై ప్రజా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తా.

ఇంతకు ముందు 10 సంవత్సరాలు ఎంపీగా ఉన్న వ్యక్తి, అంతకు , 5 ఏళ్ళు ఉన్నవారు ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు అంటూ గాలి అనిల్ కుమార్ ఆరోపించారు.

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ఇచ్చి గెలిచి అధికారంలోకి వచ్చింది.

ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమల ఏర్పాటు చేయిస్తాను.నూతన రైల్వే ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 'అమరులు చిందించిన నెత్తుటిసాక్ష్యం...మేడే.."

అక్షర విజేత,కొండమల్లేపల్లి.



అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం..

138వ మే డే పోస్టర్ ఆవిష్కరణలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపు...

138వ మే డే విజయవంతం కొరకై

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లు కరపత్రాలు ఈరోజు కొండమల్లెపల్లి అమాలి కార్మికుల అడ్డా వద్ద ఆవిష్కరించారు.. అనంతరం మాట్లాడుతూ.138వ మే డే విజయవంతం కై శ్రమజీవులు ఐక్యంగా ఊరు వాడ కంపెనీ కారా?నా ఐకెపి రైస్ మిల్స్ గూడౌన్స్ సంఘటిత అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థలలోఎర్ర జెండాలు ఎగురవేసి.చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని.

కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లు కరపత్రాలు ఈరోజు కొండమల్లెపల్లి అమాలి కార్మికుల అడ్డా వద్ద ఆవిష్కరించారు.. అనంతరం మాట్లాడుతూ.138వ మే డే విజయవంతం కై శ్రమజీవులు ఐక్యంగా ఊరు వాడ కంపెనీ కారా?నా ఐకెపి రైస్ మిల్స్ గూడౌన్స్ సంఘటిత అసంఘటిత,ప్రభుత్వ రంగ సంస్థలలోఎర్ర జెండాలు ఎగురవేసి.చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని.చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలని.

కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

1886లో పని గంటల తగ్గింపుకై జరిగిన విరోచిత పోరాటంలో చికాగో అమరవీరుల నెత్తురు చిందించిన చరిత్ర ప్రపంచవ్యాప్తంగా మరువలేమన్నారు.

ఆనాడు పని గంటలు తగ్గింపుకై పోరాటాలు చేసి సాధించు కున్నామని

నేడు ఆ హక్కులను కాపాడుకోవడానికి మళ్లీ పోరాటాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు.. మే 1న. చికాగో అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమాలు విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూలూరి వెంకటరాములు మండల కార్యదర్శి %ూతీశీఝఎఱశ్రీఱఎ% రామావత్ సొమ్లా,అందుగుల శంకర్,వెంకటయ్య హోతిరం, నందు,శ్రీను, మంగ్త తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలి: స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బూడిద తిరుపతి



అక్షరవిజేత మంథని ప్రతినిధి :- మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బూడిద తిరుపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్లో స్థానికేతరులు ఎన్నికల్లో నిలబడి ప్రజలకు కల్లబొల్లి మాటలు మాయ మాటలు చెప్పి డబ్బు సంచులతో మందు సీసలతో ప్రజలను కొనుగోలు చేసి రాజ్యాధికారం చేపట్టే ఆలోచన దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇటువంటి చర్యలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా పని చేసి చట్ట సభల్లో ప్రశ్నించే ప్రజా గొంతుకనై పని చేసి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తనను గెలిపిస్తే పెద్దపల్లి సెగ్మెంట్లో నిరుద్యోగ సమస్య నిర్మూలన కోసం కృషిచేసి నిరుద్యోగులు వలసలు వెళ్లకుండా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని రైతులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కరిస్తానని విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో ఒక యూనివర్సిటీని తీసుకువస్తానని పెద్దపల్లి కేంద్రంలో బస్సు డిపోను ఏర్పాటు చేయిస్తానని మంథని నియోజకవర్గం లో దక్షిణ కాశీగా పేరుందిన కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థాన అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని మంచిర్యాల జిల్లా కేంద్రాన్ని ఇండస్ట్రియల్ కారిడార్ గా చేసి సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా పోరాటాలు నిర్వహించిన నన్ను ఈ ఎన్నికల్లో స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

## గద్వాల:ప్రబోధా సేవ సమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం



అక్షర విజేత ఐజ: ప్రతి మానవుడు భగవద్గీత చదవాలి అని భగవద్గీతను తెలుసుకోవాలని ప్రతి ఇంటికి తిరిగి ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సంచలనాత్మక రచయిత త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆశీస్సులతో జోగులాంబ గద్వాల్ డిస్ట్రిక్ట్ ఐజ మండల్ ఐజ కమిటీ వారు పచ్చర్ల గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి భగవద్గీత చదవాలి మనకు మూల గ్రంథం భగవద్గీత మన ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలి అని చెప్పి శ్రీకృష్ణుడు చెప్పినటువంటి నిజమైన భావమును తెలుసుకోవాలని భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది.

## నలుగురికిస్వల్ప గాయాలు



అక్షర విజేత, కొండమల్లేపల్లి. జడ్చర్ల నుండి కోదాడ వరకు గల167 జాతీయ రహదారిలో మండలంలోని చిన్న అడిశర్లపల్లి వద్ద ఆటోను వెనుక నుంచి గుర్తు తెలియని కారు ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలైనవి. దేవరకొండ కు చెందిన కృష్ణ అనే వ్యక్తి జాతరలో చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి మాచర్లకు వెళ్తుండగా మార్గమధ్యలో చిన్న అడిశర్లపల్లి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలైనవి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

## భీరంగూడ లో మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు భారీ రోడ్ షో

**తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్ పార్టీని దేశంలో అధికారంలోకి తేవాలి**

**దేశం కోసం ప్రాణాలు అర్పించింది కాంగ్రెస్ అధినేతలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లే**

**హాజరయిన రాష్ట మంత్రి కొండా సురేఖ, అద్దంకి దయాకర్**




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలం మధు ముదిరాజ్ ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా పటాన్ చెరు నియోజకవర్గ స్థాయి పరిధిలో కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. బీరంగూడ సెంటర్లో వారిని గజమాలతో సత్కరించి, సన్మానించారు. అనంతరం ప్రచార వాహనంలో మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు అద్దంకి దయాకర్ లు ప్రజలకు అభివాదం చేస్తూ బీరంగూడ గుట్ట వరకు రోడ్ షో నిర్వహించారు. దారి పొడవునా మహిళలు బోనాలతో కదం తొక్కగా, ఒగ్గు కళాకారులు డోలు సప్పుళ్లతో అలరించారు. పార్టీ నాయకులు వాహనాలతో ర్యాలీగా వెంట వచ్చారు అనంతరరం కార్నర్ మీటింగులో ప్రసంగిచారు. నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యాకర్తలకు కొండా సురేఖ పిలుపునిచ్చారు. రోడ్డు షో జరుగుతున్నప్పుడు ఓటర్లను ఆకర్షించేందుకు షాపుల పేర్లతో యజమానులను పలకరిస్తూ అలరించారు. కాంగ్రెస్ దేశంలో గెలువాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే మత విద్వేషాలు రెచ్చగొట్టి సెక్యులర్ విధానానికి విఘాతం కల్గిస్తారని అన్నారు. రాముడు అంటే దేశంలో ఉన్నా అన్నివర్గాల కు దేవుడు అని కానీ బిజెపి మాత్రం తమకే సొంతం అయినట్టు వ్యవరిస్తున్నారని అన్నారు. డిసిసి సంగారెడ్డి అధ్యకురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అనంతరం అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని ఆ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించక పోతే దేశంలో ఎస్సి ఎస్టీ బిసి లు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అమిత్ షా, మోడీ లు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మారుస్తామని భహిరంగానే చెబుతున్నారని అన్నారు. కానీ రిజర్వేషన్లు భారత రాజ్యాంగం కల్పించిదని దానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని అన్నారు. మనం బీజేపీ ని ఇంటికి పపించక పోతే సామాన్య ప్రజలు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. మణిపూర్ లొ మహిళ ల పట్ల అనేక అరాచకాలు జరిగిన మోడీ ఒక్క మాట కూడా మాట్లాడ లేరని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు రక్షణ కల్పిస్తామని అన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ లు అమలు పరుస్తామని అన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమెనని అన్నారు. అప్పుడు ఓబీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని అన్నారు. ఇక కేసీఆర్ పై తనదైన శైలిలో దయాకర్ విరుచుకు పడ్డారు. కేసీఆర్ కారు వదిలి బస్సులో ప్రయాణిస్తున్నాడని కుటుంభం మొత్తం అవినీతిలో కూరుకోని పోయి కూతురు జైల్లో ఉన్నదని విమర్శించారు. రైతులకు ఆగస్టు15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు. దేశం కోసం ప్రణాలు అర్పించిన అధినేతలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లని, కేసీఆర్ మోడీలు దేశం కోసం ఏమి చేసారో చెప్పాలన్నారు. గులాబోల్లా, కమలం పువ్వొల్ల మాటలు నమ్మొద్దని చేతి గుర్తుకు ఓటేసి గెలిపించి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ల నేతృత్వంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ పటన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ కి తనకు కుల పంచాయతీలు పెట్టి మమ్ములను వేరు చేసారని కానీ తామిద్దరం కలిసే ఉన్నామని ప్రజలకు అభివాదం చేశారు. కాట శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నే మనకు బి హెచ్ ఈ ఎల్, బిడిఎల్ , ఇక్రిశాట్ మరీయ్ ఆర్డినెన్స్ పరిశ్రమలు వచ్చాయని అన్నారు. ఇందిరాగాంధీ గెలిచిన స్థానంలో తనను గెలిపిస్తే ఎంపీ నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కొల్లూరి మల్లేష్, యూసుబ్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, మున్నాభాయ్,రవీందర్, కమలాకర్,అమీన్పూర్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్యులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రాష్ట్రా అభివృద్ధికి జగనన్నే భరోసా - తెల్లం రాజ్యలక్ష్మి



అక్షర విజేత ములగలం పల్లి : రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా జీలుగుమిల్లి మండలం ములగలం పల్లి పంచాయితీలో పలు గ్రామాలలో వైసిపి పార్టీ శ్రేణులతో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి,ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని,సంక్షేమంలో నడిపించి,ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అనుగుణంగా నవరత్నాల పథకాలు అమలు చేయడం మాత్రమే కాక, విద్య, వైద్యం ,రంగాలలో ఒక సరికొత్త ఒరవడికతో శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలో ప్రజల వృత్తులను గౌరవిస్తూ వారికీ చేదోడుగా చేయూతనిచ్చే పథకాలను ప్రవేశపెట్టి, వారి ఆర్థికభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును ఇస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన మేన్ఫెస్టో వల్ల రాష్ట్ర ప్రజలకు మరింత లబ్ధి చేకూరనుందని, అభివృద్ధి అంటే జగన్,జగన్ అంటేనే అభివృద్ధి అని ఆమె తెలియపరిచారు.ఈ సూపరిపాలనలో ఆమె గెలుపు తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జె ట్టి గురునాధరావు,మండల ప్రెసిడెంట్ సందా ప్రసాద్, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్స పోచమ్మ, వైస్ ఎంపీటీసీ సోమగనీ శ్రీను, సొసైటీ ప్రెసిడెంట్ బోధ శ్రీను,సొసైటి ఛైర్మన్ గంటసాలా గాంధీ,మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, కో -అప్షన్ నెంబర్ బూరుగు ప్రేమ్ కుమార్, ఆలయ కమిటీ ఛైర్మన్ కక్కిరాల రాము, టౌన్ ప్రెసిడెంట్ కక్కిరాల చక్రదర్,మండల సెక్రటరీ కుమ్మరి నాగేంద్ర, వైసిపి నాయకులు కొప్పుల బాలు, రాజు, తగరం రాంబాబు, సిరిశెట్టి రాఘవులు,గంధం బోస్,తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరుడు రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గారు



అక్షర విజేత గద్వాల బ్యూరో: గద్వాల టౌన్ లో న్యూ హౌసింగ్ బోర్డ్ జింకలపల్లి భీమేశ్వర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కె.టి దొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాంద్ పాషా అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెంటనే వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం. ఎమ్మెల్యే వెంట జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటన్న గౌడ్, కృష్ణ, ఆంజనేయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఇంటింటి ప్రచారం



అక్షర విజేత దౌల్తాబాద్ భారతీయ జనతా పార్టీ పాలమూరు అభ్యర్థి డి కె అరుణమ్మ గెలుపు కోసం దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం చేస్తూ బీజేపీ ని గెలిపియాలని ప్రజలతో విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ రబారి రాజవర్ధన్ రెడ్డి మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్ తాలూకా కన్వీనర్ కుంద్రు నర్సింలు నాయకులు రాజశేఖర్ శ్రీశైలం మల్లయ్య త్రివిక్రమ్ రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం ఏప్రిల్ 29,2024

## నీటి కొరతను తీర్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించిన మంత్రికి హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో రోజురోజుకు నీటి కొరత పెరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి వారి సహకారంతో రంగనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్గర్ చర్ల గ్రామంలో రెండు బోర్లు వేయించడం జరిగింది. రెండు బోర్లు వేయడంతో రెండు బోర్లలో విజయవంతంగా నీళ్లు పడడం జరిగింది. నీళ్లు పడడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఉండడం వలన ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ ఇబ్బందులు తొలగిపోవాలి అంటే గ్రామంలో రెండు బోర్లు వేయించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును అడిగిన వెంటనే స్పందించి సహకారం అందించినందుకు గ్రామంలో నీటి కొరత ఉండదని గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు.అదేవిధంగా బోర్లకు సంబంధించిన నూతన రెండు బోరు మోటర్లను కూడా ఇప్పించడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులకు మాజీ ఉప సర్పంచ్ నరేష్,బార్కలి వెంకటేష్,కలమూరి తిరుమలయ్య,వెల్డింగ్ ఆంజనేయులు,సుభాన్,శ్రీను,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణంలో బిజెపి ఇంటింటి ప్రచారం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలో బీజేపీ బూత్ అధ్యక్షుల ఆద్వర్యంలో అన్ని బూత్ లలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటికి తిరిగి గతంలో ఆయన చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి రానున్న లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెపురి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, రాజన్నల రాజు చిల్ల శ్రావణ్ బూత్అధ్యక్షులు చల్ల అనూష్, స్వర్గం కళ్యాణ్, జిట్ట కుమార్, అనుకారి సాయి కృష్ణ, గుర్రం సమరసింహారెడ్డి తాదురి రామకృష్ణ, వడ్లూరి సుధాకర్, జాగిరి రాజేందర్, గంగు సంపత్, బోడిగె శ్రావణ్, పుదరి మధు, రంజిత్, బూరుగు నరేష్, దండే మహేష్, జాతరకొండ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

## చీమల కోటేశ్వరి అమ్మ కి అరుదైన గౌరవం




అక్షరవిజేత మంథని ప్రతినిధి :-
మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన చీమల కోటేశ్వరి అమ్మకు అరుదైన గౌరవం లభించింది. శనివారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్, నైజీరియా వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. తమిళనాడు ఊటీలోని గేమ్ పార్క్ గ్రాండ్ హోటల్లో డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ గోపికృష్ణన్ పాల్గొన్నారు, సీనియర్ రేడియాలజిస్ట్, కల్పవృక్షం ట్రస్ట్ ఫౌండర్ భానుప్రియ ఘనంగా సత్కరించి డాక్టరేట్లను అందించారు. సామాజిక సేవా కార్యక్రమాలు అనాధ పిల్లలు వృద్దులకు మూలికా వైద్యం అందించి రోగులను బాగు చేయడం కరోనా సమయంలో రోగులకు సేవలు అందించడం తో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేసినందుకు సంతోషంగా ఉందని కోటేశ్వరి అమ్మ తెలిపారు. డాక్టరేట్ మరింత బాధ్యత పెంచిందని ఆమె పేర్కొన్నారు. కోటేశ్వరి అమ్మకు కు డాక్టరేట్ రావడం పట్ల సెంటినరీ కాలనీ తోపాటు ఖమ్మం జిల్లా ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎన్నికల సమన్వయకర్తగా రొండా మల్లారెడ్డి !!



అక్షర విజేత ,శివంపేట.
మెదక్ పార్లమెంట్ పరిధి నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ లోక్ సభ ఎన్నికల సమన్వయకర్త ( కోఆర్డినేటర్ ) గా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ సేవకుడు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రొండా మల్లారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసి నియమించారు. ఈ సందర్భంగా రొండా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం తన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు తనను నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు రొండా మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి, మహేష్ కుమార్ గౌడ్ లకు ఆదివారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో అందరి నాయకులను కలుపుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మల్లారెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, యువకిశోరం, రాహుల్ గాంధీ ఆదేశాలతో టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఈ 6 గ్యారంటీ హామీలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేయగా, మరో గ్యారెంటీ అయిన రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కాగా, పార్లమెంటు ఎన్నికల కోడ్ అడ్డువచ్చి రుణమాఫీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ ఆరో గ్యారెంటీ అమలు ఎందుకు ఆగిపోయిందో అనే విషయాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు విడమర్చి చెప్పి, వివరించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ నాయకగణంపై ఉన్నదని ఈ అంశాన్ని ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా చేయాలని కాంగ్రెస్ ఢిల్లీ హైకమాండ్ రాష్ట్ర నేతలకు గుర్తు చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలో ఎక్కడ కూడా అంతర్గత విభేదాలకు తావు లేకుండా, ఎన్నికల్లో నాయకులకు, కేడర్ కు సమన్వయ లోపం రాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమన్వయకర్తలను నియమించారు అని అన్నారు.

## సభల జోరు.. ప్రచార హోరు బడా లీడర్ల సభలతో పార్టీ క్యాడర్లో జోష్

### మెదక్, జహీరాబాద్ లోక్ సభ సెగ్మెంట్లలో ప్రచార జోరు పెంచిన పార్టీలు

### ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి, కేంద్ర హోం మంత్రి, రాష్ట్ర మంత్రుల ప్రచార సభలతో శ్రేణుల్లో ఉత్సాహం



అక్షర విజేత :-
పార్లమెంట్?ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచార జోరు పెంచాయి. ఉమ్మడి మెదక్? జిల్లా పరిధిలో విస్తరించి ఉన్న మెదక్, జహీరాబాద్?లోక్?సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్? పార్టీలు మొన్నటి దాక అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ మీటింగ్? లు నిర్వహించి లీడర్లు, క్యాడర్? ను ఎన్నికలకు సన్నద్ధం చేశాయి. ఇప్పుడు ఎలక్షన్?సమీపిస్తుండడంతో ప్రచారంపై ఫోకస్? పెట్టాయి. ఇందులో భాగంగా పోటా పోటీగా రోడ్?షోలు, కార్నర్? మీటింగ్?లు, భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నారు.
ఓ వైపు ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు లోక్? సభ నియోజకవర్గ ఇన్?చార్జిలుగా ఉన్న మంత్రులు, మాజీ మంత్రులు, రాష్ట్ర స్థాయి పార్టీ నాయకులు, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్? చైర్మన్?లు, మాజీ చైర్మన్?లు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతేగాక ఓటర్లను ఆకట్టుకునేలా, వారి మద్దతు కూడగట్టుకోవడానికి బడా నేతల బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్? మెదక్ లోక్? సభ నియోజకవర్గ కేంద్రమైన మెదక్? పట్టణంలో సీఎం, పీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి రోడ్? షో, కార్నర్? మీటింగ్, జహీరాబాద్? లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి పెద్ద శంకరంపేటలో జన జాతర బహిరంగ సభ నిర్వహించింది.
ఆయా లోక్?సభ నియోజకవర్గాల కాంగ్రెస్? ఎన్నికల ఇన్?చార్జిలు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. త్వరలో సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్? అగ్రనేత రాహుల్? గాంధీ ప్రచార సభ నిర్వహించేందుకు కాంగ్రెస్?ప్లాన్? చేస్తోంది. బీఆర్ఎస్? ఇటు మెదక్, అటు జహీరాబాద్? రెండు లోక్? సభ నియోజకవర్గాలకు కలిపి ఆందోల్? మండలం సుల్తాన్?పూర్?లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించింది. దీనికి బీఆర్?ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్?హాజరయ్యారు. నామినేషన్ల చివరి రోజు మెదక్ పట్టణంలో నిర్వహించిన రోడ్? షో, కార్నర్? మీటింగ్?లో మాజీ మంత్రి హరీశ్?రావు? పాల్గొన్నారు. బీజేపీ మెదక్?లో గోవా సీఎం ప్రమోద్ సావంత్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రచార సభ నిర్వహించగా, సిద్దిపేటలో ప్రచార సభకు కేంద్ర హోం మంత్రి అమిత్?షా హాజరయ్యారు. మెదక్, జహీరాబాద్?లోక్?సభ నియోజకవర్గాలకు కలిపి ఈనెల 30న మెదక్? జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించే ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. రోడ్? షోలు, కార్నర్? మీటింగ్?లు, బహిరంగ సభలు మూడు ప్రధాన పార్టీల క్యాడర్?లో జోష్? నింపుతున్నాయి. పోలింగ్?తేదీ సమీపిస్తుండడంతో ఎన్నికల ప్రచారం మరింత ఊపందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వెల్లటూరు గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసిన : కొత్త కళ్యాణ్ రావు





అక్షరవిజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధి లోని వెల్లటూరు గ్రామంలో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల కష్టాలను చూసి తన సొంత ఖర్చుతో కే యం ఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో (18 లక్షల రూపాయలు వేచించి) రెండు బోర్లు దింపి రెండు కిలోమీటర్లు పైప్ లైన్ చేసి నీటిని ఊరిలోకి పంప్ చేసి అక్కడినుండి మోటర్ ల సహాయంతో మిషన్ భగీరథ పైప్ లైన్ కు కలిపి వెల్టూర్ గ్రామానికి శాశ్వత నీటి పరిష్కారం చేసిన అపర భగీరథుడు కాంగ్రెస్ పార్టీ యువనేత కొత్త కళ్యాణ్ రావు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు అనంతరం కొత్త కళ్యాణ్ రావును శాలువాతో సన్మానిచటం జరిగింది. అనంతరం మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వెల్లటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ప్రతి ఒక్కరూ మే 13 న జరిగే ఎన్నికలో చేతి గుర్తుపై ఓటు వేసి మల్లురవి గారిని నీ పార్లమెంట్ కి పంపాలని ప్రజలను కోరారు.అనంతరం అయ్యవారి పల్లి గ్రామ%శీ%లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికలో ఎలా దుసుకపోవలో దిశ నిర్దేశం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా చల ప్రతిష్ట మహోత్సవం



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

పట్టణంలోని సాయిరాం పుర కాలనీలోని భక్తఆంజనేయ స్వామి దేవాలయం లో సీతా రామచంద్ర మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు . ఈ కార్యక్రమం లో భాగంగా పుణ్యాహవాచనం, , గణపతి పూజ, సర్వతో భద్ర మండల, యోగిని, వాస్తు, నవగ్రహ, కలష స్థాపన మరియు జల, పుష్ప, దాన్య, శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హెూమాలు,సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ, ప్రశాంత్, కిరణ్ కంచె కుమార స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ, రాజేంద్ర ప్రసాద్, ప్రభు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు భగవంతుని సేవకు మించిన భాగ్యం లేదు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :-

మొదటి సారిగా గోటి తలంబ్రాలు సీతారాముల, పార్వతిపరమేశ్వరుల కళ్యాణానికి అందిస్తుంది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ. ఆదివారం నాడు కృష్ణాలయంలోని గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల సీతారాములకు గోటి తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తారు. అదే విధంగా గజ్వేల్ లొ జరిగే కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు ఉపయోగించాలనే దృడ సంకల్పంతో వేలాది భక్తులచే గోటి తలంబ్రాలను రామనామ స్మరణ చేపిస్తూ తయారు చేపిస్తున్నానన్నాడు.ఈ కార్యక్రమంలో కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, అత్తెల్లి లక్ష్మయ్య, దార రాంచంద్రం, భక్తబృందం పాల్గొన్నారు.

## మానుకోట జిల్లాలో మంచినీటి సరఫరాలో అంతరాయం మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలో సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోతుందని మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు పనులు నెలకొన్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోనుందని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని రాయపర్తి, నర్సంపేట డివిజన్ లో అన్ని గ్రామాలు, ఆవాసాలకు సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానికంగా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# దద్దరిల్లిన అమీన్ పూర్.. పటాన్చెరు నియోజకవర్గంలో నీలం మధు ఎన్నికల ప్రచారం

**గజమాలతో సత్కారం, బోనాలు, వాహనాలతో ర్యాలీ**

**బీరంగూడ కమాన్ నుంచి బీరం గూడ గుట్ట వరకు రోడ్ షో..**

**భారీగా తరలివచ్చిన జనం..**







అక్షర విజేత :-

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంతో పటాన్ చెరు దద్దరిల్లిపోయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పటాన్ చెరు నియోజకవర్గ పరిధి అమీన్పూర్ మండలం బీరంగూడ కమాన్ నుండి బీరంగూడ గుట్ట వరకు మూడు కిలోమీటర్లు ప్రచారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ, పీసీసీ జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, తన వర్గీయులు ఘన స్వాగతం పలికారు. బీరంగూడ సెంటర్లో వారిని గజమాలతో సత్కరించి, సన్మానించారు. అనంతరం ప్రచార వాహనంలో మంత్రివర్యులు కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ బీరంగూడ గుట్ట వరకు రోడ్ షో నిర్వహించారు. దారి పొడవునా మహిళలు బోనాలతో కదం తొక్కగా, పార్టీ నాయకులు వాహనాలతో ర్యాలీగా వెంట వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార ప్రజల నుంచి అభివాదం చేస్తూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా నీలం మధు రోడ్ షో ను తిలకించేందుకు బీరంగూడ సెంటర్ కు భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో %×చీుఖజ% జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, మున్నాభాయ్,రవీందర్, ఇసుబ్, కమలాకర్, మల్లేష్, అమీన్పూర్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు మాసాల కాలంలో రాష్ట్ర ప్రజలకు తాగునీరు సాగునీరు అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం-మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి





అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

మర్కుక్ మండలంలోని దామరకుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వెంకట రామా రెడ్డి కి మద్దతు తెలుపుతూ గడపగడపకు కరపత్రాలను పంచుతూ గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న మోసపూరిత విధానాలను గడపగడపకు తెలుపుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. మండల ముఖ్య నేతలతో దామరకుంట గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలను పంచారు, గ్రామ ప్రజలందరూ మేమంతా బిఆర్ఎస్ పార్టీ వెంటనే ఉంటామని,కారు గుర్తుకే ఓటేస్తామని ప్రజలు తెలపడం చాలా సంతోషంగా ఉందని వంటేరు ప్రతాప్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్,జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, గ్రామ ప్రజలతో ప్రసంగిస్తూ గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయింది అన్నారు, మెదక్ గడ్డ అంటేనే బిఆర్ఎస్ పార్టీ అడ్డ అని, మెదక్ లో వెంకట్రామ్ రెడ్డి గెలుపు ఎప్పుడో ఖాయమైందన్నారు.గజ్వేల్ నియోజకవర్గం లోని పంటలు ఎండిపోతున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు వారి స్వలాభం కోసం ప్రజలను రైతులను పట్టించుకోవడం లేదు అన్నారు, కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ లాంటి ప్రాజెక్టుల ను నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతుల పొలాలకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ ది అని, కానీ ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్న కూడా రైతుల పొలాలకు కానీ ప్రజలకు కానీ సాగునీరు తాగునీరు అందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు ఎక్కువయ్యాయని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి శ్రీరామరక్షగా ఉన్నాయన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు గడుస్తున్న రైతులకు సాగునీరు అందించకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయని మండిపడ్డారు దాదాపు ఈ నాలుగు మాసాలలో 250 పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు, పట్టణాలలో ప్రజలకు త్రాగునీరు అందక ఇబ్బందులకు గురవుతున్నారు, అబద్ధపు అసత్యపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రజలకు మాయ మాటలు చెప్పి రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కీములు స్కాముల పార్టీ అన్నారు, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసూళ్లకు పాల్పడుతూ వసూల్ రాజాగా చలామణి అవుతున్నారన్నారు, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు, ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు,కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు, గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో సంక్షేమంలో 50 సంవత్సరాలు ముందుకు వెళ్లిందన్నారు, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కుల సంఘం వాళ్ల భవనాలకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన 170 కోట్ల రూపాయలు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకొని గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకుందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు, ఆరు గ్యారెంటీ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు,కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు, గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో సంక్షేమంలో 50 సంవత్సరాలు ముందుకు వెళ్లిందన్నారు, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కుల సంఘం వాళ్ల భవనాలకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన 170 కోట్ల రూపాయలు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కు తీసుకొని గజ్వేల్ అభివృద్ధిని అడ్డుకుందని విమర్శించారు, 170 కోట్ల మంజూరును వెనక్కు తీసుకున్న కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను యువకులను కోరారు, ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజ్, దామరకుంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాయత్రీ బాల్ నర్సయ్య , గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్,ఉపసర్పంచ్ ఆంజనేయులు,వరదరాజ్ పూర్ తాజా మాజీ సర్పంచ్ అప్పల ప్రవీణ్,మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, సంతోష్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,పత్తి బాబు, మరియు వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు ఉపసర్పంచ్ లు వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల పరిధిలో అన్ని గ్రామాలలో మంత్రి జూపల్లి పర్యటన

**ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు!!**

**ఎన్నికల తర్వాత ప్రతి గ్రామానికి నేనే వస్తాను!!**

**ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారం చేస్తాం!!**

**ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం!!**

**పార్లమెంట్ ఎన్నికల్లో మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి!!**



అక్షరవిజేత చిన్నంబావి

చిన్నంబావి మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు.చిన్నంబావి మండలంలోని చిన్నమారుర్,వెల్టూర్,చెల్లేపాడు,అయ్యవారిపల్లి,కొప్పునూరు మరియు పెద్దమారూర్ గ్రామాలలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పర్యటించారు.ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమై గ్రామ సమస్యల గురించి,ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వారితో చర్చించారు.ఈ సందర్భంగా ఇల్లు లేని మహిళలు మంత్రి గారి దృష్టికి వారి సమస్యలు తీసుకురాగా గతంలో కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూంలు నిర్మిస్తామని మోసం చేశారని కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని వారు తెలియజేశారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రతి గ్రామానికి నేనే స్వయంగా వస్తానని నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కూడా చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రవీణ్‌కుమార్ లాంటి వ్యక్తి మళ్లీ దొరకడు ఎంపీగా గెలిపించండి: కెసిఆర్

**నాగర్ కర్నూల్ ప్రజలకు కేసీఆర్ పిలుపు!!**

**నాగర్ కర్నూల్ చిత్రపటాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టే నాయకుడు ఆర్ ఎస్ పి!!**

**ఇట్లాంటి వ్యక్తి మరోక్కసారి దొరకరు ఆలోచించండి!!**



అక్షరవిజేత చిన్నంబావి

నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంచిగా చదువుకున్న నాయకుడు,మంచి విద్యావంతుడు మాజీ ఐపీఎస్ అధికారి.నాగర్‌కర్నూలు చిత్రపటాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టే నాయకుడు.అలంపూర్‌లో పుట్టిన బిడ్డ,సొంతగడ్డ నాగర్ కర్నూల్ కు సేవ చేయాలని మీ ముందుకు వచ్చాడు.మీరు బలాన్ని ఇస్తే ప్రవీణ్‌కుమార్‌తో సహా జిల్లా ముఖ్యనాయకులందరూ కలిసి ముఖ్యమంత్రి మెడలు వంచి అన్ని హామీలు అమలు చేయిస్తాం.ఆ శక్తిని,బలాన్ని మీరు అందించాలని,నేను ముఖ్యమంత్రి అయినంక ప్రవీణ్‌కుమార్‌ను పిలిచి గురుకులాలను బాగా నడుపుతున్నారని చెప్పి,ఇంకా బాగా నడపాలని చెప్పా.బడ్జెట్ పెంచుకొమని చెప్పా.గురుకులాను జూనియర్ కాలేజీలుగా చేయాలని చెప్పా.ఇప్పుడు తెలంగాణ గురుకులాలంటే అంతర్జాతీయ స్కూల్స్‌కు సమానం.అద్భుతమైన డాక్టర్లు,ఇంజినీర్లు,ఐఐటీలు,ఐఐఎంలు,ఐపీఎస్‌లు,పైలట్లు,ఎవరెస్టు శిఖరాలు ఎక్కిన బిడ్డలను తయారు చేసిండు.ఆయనకొక కమిట్‌మెంట్ ఉంది.దేశాన్ని బాగు చేయాలని ఉంది.అట్టడుగు వర్గాలను పైకి తేవాలని,రైతులను కాపాడుకోవాలని,రాష్ట్రానికి మేలు చేయాలని ఉంది.ఆషామాషీ వ్యక్తి కాదు.ఇట్లాంటి వ్యక్తులు గెలిస్తే మనందరికీ మేలు జరుగుతుంది.ఇట్లాంటి వ్యక్తి మరోసారి దొరకరు.దయచేసి ఆలోచన చేయండి అని కెసిఆర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి అశేష జనసంద్రంతో నాగర్ కర్నూల్ గులాబీ మాయమైపోయింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు,తాజా మాజీ ఎమ్మెల్యేలు,నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,వివిధ తాలూకా నాయకులు,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు  పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ములుగు బార్డర్ చెక్ పోస్టును తనిఖీ చేసిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు




అక్షర విజేత గజ్వేల్ :-

గజ్వేల్ రూరల్ సిఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లాలో చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24%శ%7 నిరంతర నిఘా  ఉంచాలని మూడు షిఫ్టుగా విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ అధికారులు జిల్లా ఎన్నికల అబ్జర్వర్లు తనిఖీ చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు.  అక్రమంగా ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేని నగదు కానీ మద్యం మరియు ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను, మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షున్యంగా తనిఖీ చేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వచ్చిపోయే వాహనాలను పరిశీలిస్తూ  తనిఖీలు చేయాలని తెలిపారు. రాత్రి సమయాల్లో తనిఖీ చేసేటప్పుడు టార్చ్ లైట్ తప్పక ఉపయోగించాలని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 7వ వార్డు గుడుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నివాసంలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో, బందయ్య అమ్మా నాన్నల షష్టి పూర్తి మహోత్సవ కార్యక్రమంలో  వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఆదివారం గుడుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నివాసంలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవము కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం బందయ్య అమ్మానాన్నల షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారిని ఆశీర్వదించారు.



# మానుకోట జిల్లాలో మంచినీటి సరఫరాలో అంతరాయం

## మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్

అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలో సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోతుందని మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు పనులు నెలకొన్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోనుందని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని రాయపర్తి, నర్సంపేట డివిజన్ లో అన్ని గ్రామాలు, ఆవాసాలకు సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానికంగా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆర్ డబ్ల్యూ ఎస్ ముత్తారం ఏఈ ప్రణవ్ పై ఈఈ మరియు డిఈ మంథని గారికి పిర్యాదు



అక్షరవిజేత మంథని ప్రతినిధి :-మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ నీ ఇంటికి మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ ఇవ్వాలంటే రోడ్ పగలకొట్టాలి మరియు మెయిన్ రోడ్డుకు దూరం కాబట్టి పైప్లు కావాలని 2000/- రూపాయలు తీస్కొని గత సంవత్సరాల కాలం నుండి నల్లా కలెక్షన్ అడిగితే సీసీ రోడ్ చీల్చితే నీ మీద నామీద కేసు అవుతుందని నల్లా వేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్న ఏఈ ప్రణవ్ పై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని,నాకు నల్ల కలెక్షన్ ఇస్తూ ఏఈ ప్రణవ్ సస్పెండ్ చేయాలని  ఈఈ పెద్దపల్లి మరియు డిఈ మంథని కి పిర్యాదు చేసినట్లు బీజేపీ నాయకులు తీర్ధలా కొమురెల్లి డిమాండ్ చేశారు

## కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

## బిజెపి మండల ఉపాధ్యక్షులు శివారెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి: కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజెపి కొమురవెల్లి మండల ఉపాధ్యక్షుడు వంగా శివారెడ్డి అన్నారు. ఆదివారం రోజున మండలంలోని మర్రిముచ్చాలలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లో గడ్డి నుంచి మొదలు పెడితే బొగ్గు దాకా కుంభకోణాలకు పాల్పడి లక్షల కోట్ల దేశ సంపదను కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలే దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్ల కోసం కనపడ్డ దేవుళ్ళ మీద ఒట్టు వేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర సంపద దోచుకున్న కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్తుందని, బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లం కిష్టయ్య, పిన్నింటి ముకుందరెడ్డి, వంగాబాపురెడ్డి, ఉదకంస్వామి, చింతలశ్రీరామ్, తలారినాగరాజు, శ్రీనివాస చారి, వంగా నర్సిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.








## బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంనసురుళ్లబాద్ మండల ప్రెసిడెంట్ బలరాం సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

నసురుల్లాబాద్ మండలం బొప్పస్ పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రెసిడెంట్ బలరాం సింగ్ ఈ రోజు యువనాయకులు నరేష్ రాథోడ్ ఇంటి వద్ద గౌరవ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలను చూసి అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యేందుకు పార్టీ లో చేరుతున్నట్టు బలరాం సింగ్ తెలిపారు నసురుల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నందు గారు టీపీసీసీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు ప్రతాప్సింగారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకొండ భాస్కర్ మాజీ ఎంపీపీ బజ్జ నాయక్ మంత్రి గణేష్ తదితరులు ఉన్నారు

## మే డే ను జయప్రదం చేయండి
## సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మే ఒకటి. నాడు జుక్కల్ నియోజకవర్గం లోని. 8 మండల కేంద్రాలలో మేడే కార్యక్రమం లో. సిఐటియు అనుబంధ సంఘాల కార్మిక సంఘం సభ్యులందరూఅనగా. గ్రామపంచాయతీ కార్మికులు. ప్రభుత్వ పాఠశాలల. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్. ఆశ కార్యకర్తలు. భవన నిర్మాణ కార్మికులు. ఆల్ హమాలి రంగాల కార్మికులు. ఆటో యూనియన్ కార్మికులు. బీడీ కార్మికులు. ప్రతి ఒక్కరు మే 1న నిర్వహించే మేడే ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ అన్న జూకల్ నియోజకవర్గం లోని కార్మిక సోదరులందరికీ విజ్ఞప్తి చేశారు.1886లో. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకంగా. 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యజమాన్యం పోలీసులతో జరిపిన దాడిలో అమరులైన తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని. అప్పటినుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉన్న కార్మికులు మే 1వ తేదీ నాడు మే డే ఉత్సవాలు జరుపుకుంటున్నారని సురేష్ అన్నఅన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక రకాల భారము మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంఘం పెట్టుకొని హక్కులను కాల రాస్తుందని అన్నారు. కార్మిక. ప్రజా. రైతు. వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలనికార్మిక.ప్రజా.రైతులకు.సురేష్ అన్న విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత కొండపాక

మండల పరిధిలోని లకుడార గ్రామంలో కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో దూదేకుల బాబు కుమార్తె షాహిన్ కుటుంబాన్ని మృతి చెందారు .ఆదివారం రోజున గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మరియు మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి లకుడారం గ్రామ మాజీ సర్పంచ్ కందూరి కనకవ్వ అయిలయ్య , ధమ్మకపల్లి మాజీ సర్పంచ్ నీల మల్లేశం , మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అండాలమ్మ ,మాజీ సర్పంచ్ నాగపురి మురళి, బచ్చలి రవీందర్, పత్తిరి రాము, స్వామి, కుమ్మరి బాలేశం ,కుమ్మరి చంద్రం ,లంబ మైసయ్య ,చింతల చందు తదితరులు పాల్గొన్నారు

# మోడీ పాలన దేశానికి శ్రీరామరక్ష

### కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి
### నీతి నిజాయితీపరుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి
### అవినీతిపరుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి
### వికారాబాద్ కాన్స్టెన్సీ ఇంచార్జ్ విశ్వజిత్ రెడ్డి, కోఆర్డినేటర్ వడ్ల నందు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

నరేంద్ర మోడీ పాలన భారత దేశానికి శ్రీరామరక్ష అని బిజెపి పార్టీ వికారాబాద్ కాన్స్టెన్సీ ఇంచార్జి విశ్వజిత్ రెడ్డి, కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. ఆదివారం



విశ్వజిత్ రెడ్డి, వడ్ల నందు బిజెపి పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్, పెళ్లిమడుగు, ఎర్రవల్లి, అత్వెల్లి, మదన్ పల్లి, మైలార్ దేవరంపల్లి, నీలారం, రాళ్ల చిట్టంపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కోళ్ల, దాన కుంభకోణంలో కూరుకున్న అవినీతిపరుడని ఘాటుగా స్పందించారు. నరేంద్ర మోడీ పాలనలో ప్రతి గ్రామము అభివృద్ధి చెందిందని అన్నారు. గ్రామాలలో ఉన్న ప్రకృతి వనం, స్మశాన వాటికలు, బాత్రూంలు, రోడ్లు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి అభివృద్ధి లో కేంద్ర ప్రభుత్వం సహకారం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఇంచార్జ్ సత్యనారాయణ రెడ్డి, మదనపల్లి మాజీ సర్పంచ్ విజయరాజ్, శివరాజ్ గౌడ్, పవన్ రెడ్డి, యాచారం శేఖర్, గొట్టిముక్కుల యాదగిరి, మాజీ సర్పంచ్ నర్సింలు, అనంతయ్య పంతులు, దళిత మోర్చా, ఓబిసి మోర్ష, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి గర్భిణీ మృతి
## నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో దారుణం - శవంతో ఆస్పత్రి ముందు ఆందోళన..






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం వికటించి గర్భిణీ చనిపో యింది. న్యాయం చేయాలం టూ శవంతో ఆసుపత్రి ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాధితుల కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాలూరి గ్రామానికి చెందిన కంఠం స్రవంతి (35) నాలుగు నెలల గర్భిణి వైద్య పరీక్షలు నిమిత్తం శనివారం ఉదయం నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడిలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి డాక్టర్ ని సంప్రదించగా సదరు వైద్యులు గర్భంలో ఉన్న పాప పరిస్థితి బాగాలేదని హార్ట్ బీట్, శ్వాసకు సంబంధించిన సమస్యతో ఉందని వైద్యుడు గర్భిణికి తెలిపారు. వెంటనే అబార్షన్ చేయాలని లేకుంటే ప్రమాదం ఉందని వైద్యుడు తెలిపారు. అబార్షన్ కు సంబంధించిన మందులు గర్భిణీకి ఇచ్చారని బంధువులు ఆరోపించారు. దీంతో మందులు తీసుకొని ఇంటికి వెళ్ళామని బంధువులు తెలిపారు. తీరా అబార్షన్ కు సంబంధించిన మందులు వేసుకున్న అనంతరం గర్భిణీకి తీవ్ర రక్తస్రావం రావడంతో సదరు భర్త బంధువులు తీవ్ర ఆందోళనకు గురై ఫోన్లో వైద్యుని సంప్రదించారు. ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని ఉదయాన్నే గర్భిణీ నీ ఆస్పత్రికి తీసుకురావాలని వైద్యుడు సూచించినట్లు బంధువులు తెలిపారు. ఆదివారం ఉదయం గర్భిణీని తీసుకొని ఆసుపత్రికి తీసుకురాగా గర్భిణీ పరిస్థితి విషమించిందని మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సదరు ప్రైవేట్ వైద్యులు సూచించినట్లు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక గర్భిణీ బంధువులు గర్భిణిని మరో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించిందని మరో ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు తెలపడంతో బంధువులు తీవ్ర ఆందోళన గురయ్యారు. గర్భిణీ శవంతో ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు. గర్భిణీ కి వైద్యం అందించడంలో సదరు ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుడు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే మృతి చెందిందని న్యాయం చేయాలని బంధువుల రోదనలు మిన్నంటాయి. న్యాయం జరిగేంతవరకు ఇకనుంచి వెళ్ళేదిలే అయ్యాలిటీ ఆసుపత్రి ఎదుట భీష్మించుకుని కూర్చున్నారు. సదరు బాధితులకు ప్రవేట్ ఆసుపత్రి యాజమాన్యం కొంతమేరకు నష్టపరిహారం చెల్లించడంతో సమస్య కాస్త సద్దుమణిగింది.

## ఈనెల 30న అల్లాదుర్గం మోడీ సభను విజయవంతం చేద్దాం...
## ఓబీసీ మోర్చా రాష్ట్ర పూర్వాధ్యక్షులు ఆలే భాస్కర్ రాజు

అక్షర విజేత ఆందోల్,అల్లాదుర్గం: –

భారత్ ని ఆర్థికంగా సామాజికంగా సుస్థిర పరుస్తూ , దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ సరిహద్దుల్లో అంతర్గత భద్రతలో రాజీ పడకుండా నిరంతరం శ్రమిస్తున్న దేశ ప్రధానమంత్రి మోడీ అని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలయ భాస్కర్ రాజ్ అన్నారు. ఈనెల 30న మోదీ అల్లాదుర్గం వస్తున్నందున దేశభక్తులైన ప్రజలు తరలిరావాలని ఆయన అన్నారు. ఆదివారం నాడు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రపంచ దేశాలు గర్వించే స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ పై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఈ పార్లమెంటులో మన ప్రధాని మోడీ అయ్యాక సంగారెడ్డి–నాందేడ్ జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేయడమేకాకుండా.... నిజాంపేట్ నారాయణఖేడ్ బీదర్ రోడ్డు పనులను సైతం ప్రారంభించారన్నారు. జూకల్ రూర్బన్ క్లస్టర్ కేంద్రాలలో వందలాది కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. నారాయణఖేడ్ ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల నిర్మాణం, జరాసంఘంలో కేంద్రం మంజూరు చేసిన కేంద్రీయ విద్యా సంస్థ, అన్ని మండల కేంద్రాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, జహీరాబాద్ లో నీమ్జ్ పారిశ్రామిక వాడ స్థాపన . ఇలాంటి అభివృద్ధి పథకాలే కాకుండా ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ రైతుల కోసం ఫసల్ బీమా యువత కోసం ముద్ర లోన్లు విశ్వకర్మ యోజన, గ్రామాలు సిసి రోడ్లు , డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు , ప్రతి ఇంట మరుగుదొడ్డి, స్వచ్ఛ జల అభియాన్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన నరేంద్రమోడీ గారి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలని ఆలే భాస్కర్ రాజు



కోరారు. జహీరాబాద్ పార్లమెంటులో కాషాయం జెండా ఎగరేయడం లక్ష్యంగా ఈనెల 30న నిర్వహించే మోడీ సభను ప్రతి ఒకరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మఠం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం ఏప్రిల్ 29,2024
హైదరాబాద్

## మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడపొద్దు ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండ



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్సై నందీకర్ సూచించడం జరిగింది. అదేవిధంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దని ఎస్సై హెచ్చరిస్తున్నారు. హాస్టల్ నుండి వచ్చినటువంటి మైనర్ బాలులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నారు. మైనర్ బాలులు ఎక్కడైనా ద్విచక్ర వాహనాలపై కనబడితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నందికర్ సూచించడం జరిగింది. అదేవిధంగా ఎండ వేడి తీవ్రత తీరడం కోసం పిల్లల్ని బావులులకు,చెరువులోకి,కాల్వలోకి పంపొద్దని పిల్లల తల్లిదండ్రులకు ఎస్సై నందికర్ సూచిస్తున్నారు.

## బి.ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డికి ముదిరాజుల మద్దతు

## ముదిరాజు మండల అధ్యక్షుడు జిర్ర రాజు



అక్షర విజేత కొండపాక
మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామారెడ్డికి కొండపాక మండల ముదిరాజ్ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఆదివారం మండలంలోని మర్పడగలో కొండపాక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జిర్ర రాజు అధ్యక్షతన సంగం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థికి పూర్తి మద్దతునిస్తూ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కొట్టాల యాదగిరి పాల్గొని మాట్లాడారు. ముదిరాజులకు బిఆర్ఎస్ పార్టీ సముచిత స్థానం ఇచ్చిందని పేర్కొన్నాడు. వెంకటరామారెడ్డి గెలుపుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరాడు. ఎంపీగా ఆయన గెలిచిన తర్వాత 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు పేదల అభ్యున్నతికి ఆయన కృషి చేస్తాడని తెలిపాడు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కుక్ మండలంలోమెదక్ ఎంపీ లిఅభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పర్యటన

### నీలం లిమధు ముదిరాజ్ బిడ్డ ర్యాలీ ని విజయవంతం చేయాలి మార్కుక్ మండల ముదిరాజ్ నాయకులు



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల కేంద్రానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్  ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీకి మార్కుక్ మండల%శీ% ముదిరాజ్ సంఘాలు ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ బిడ్డలందరూ విచ్చేసి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుచున్నా%శీ%. ఇట్టి కార్యక్రమంలో  పాతూరు స్థానిక తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు పాతూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు %ఎష్ట్ర%. కనకయ్య మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు %+%. నర్సింలు ,%జష్ట్ర%. కనకయ్య, లింగ సత్యనారాయణ మార్కుక్ మండల సీనియర్ నాయకులు, నిమ్మకాయల గణేష్ వంటిమామిడి మార్కెట్ మాజీ డైరెక్టర్, మన్నె శ్రీనివాస్ గజ్వేల్ కో కన్వీనర్, కాశబోయిన స్వామి, నవీన్, సంజీవ్ శేఖర్, సాయి, రాజు, నర్సింలు పాల్గొనడం జరిగింది..

## సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలి.

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



అక్షర విజేత గజ్వేల్ :-
భారత రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో అసమానతల రూపు మాపడానికి సామాజిక న్యాయ ఎజెండాను అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేసారు.
. డిబిఎఫ్ అధ్వర్యంలో చెపట్టిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమంలో భాగంగా అదివారం నాడు గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో కేంద్ర ఎన్నికలు దళితుల అకాంక్షలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా  డిబిఎఫ్  జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చుతమని ప్రకటిస్తు ,రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్దంగా  ఇడబ్ల్యు ఎస్ రిజర్వేషన్ లను అగ్రకులాలకు అమలు చేస్తు ,ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీ ల హక్కులనుకాల రాస్తున బిజెపి ని ఓడించాలన్నారు.  కుల గణన చేయడం లేదన్నారు.దేశ వ్యాప్త ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ చట్టం చేయాలన్నారు.గత పదేళ్ళుగా కేంద్ర బడ్జెట్ లో దళితుల సమగ్ర అభివృద్ధి కి నిధులు కేటాయించలేదని,స్కాలర్ షిప్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెసిందన్నారు. విద్యా,వైద్యాన్ని ప్రవేటికరణ నుండి కాపాడి 20 శాతం చొప్పున నిధులు కేటాయించాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి నిధులు తగ్గిస్తు కార్మిక వ్యతిరేక విధానాలను బిజెపి అవలంభించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయాలని,41 సిఅర్ పి రద్దు చేసి నిందుతులను కఠినంగా శిక్షించాలన్నారు.భూసంస్కరణలను అమలు చేసి భూమి లేని పేదలకు హక్కు గా భూపంపిణి చేయాలన్నారు. పేదలకు పక్కా గృహాలను నిర్మించి ఇవ్వాలని,నిరుద్యోగులకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,మానవ హక్కుల వేదిక నాయకులు మల్లేశం, వివిధ సంఘాల నాయకులు పి.ఎల్లయ్య,కాశీం,బాస్కర చారి ,సత్తయ్య,కనకప్రసాద్,రాజు,చంద్రయ్య ,న్యాయవాది బత్తుల రాజు ,ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## పోరుగడ్డ వరంగల్ కు బయలుదేరిన ఉద్యమ నేత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
పోరుగడ్డ ఓరుగల్లు కు బయలుదేరిన గులాబి అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో వరంగల్ రోడ్ షోకు బయలుదేరారు. వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి అయిన సుధీర్ కుమార్ గెలుపు కోసమై ఉమ్మడి వరంగల్ బిఆర్ఎస్ ముఖ్య నేతల బహిరంగ రోడ్ సభ ప్రచారానికి బయలుదేరారు.కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించనున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రచార రథం అయినా బస్సులో ఘట్కేసర్ బైపాస్,భువనగిరి బైపాస్ నుండి జనగాం స్టేషన్ గన్ పూర్ మీదగా వరంగల్ రోడ్ షోలో ప్రచారంలో పాల్గొంటారు.

## అంకమ్మకు బోనాలు సమర్పించిన మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల.



అక్షర విజేత తల్లాడ:
 తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్నటువంటి అంకమ్మ,మహాలక్ష్మమ్మ,మద్ది రావమ్మల జాతర ముగింపు రోజున అంకమ్మకు బోనాలు సమర్పించడం ఆనావాయితీగా వస్తున్న ఆచారం,ఈ క్రమంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల మరి కొంతమంది మహిళలు కలిసి అంకమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని సుభిక్షంగా కాపాడాలని,కుటుంబాలను, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్డ నిర్మల,దొడ్డ రమా, నున్నా వేణు,దొబ్బల వాణి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దోచుకున్నంత బ్రిటిష్ వాళ్లు కూడా దోచుకోలేదు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని 38వ డివిజన్ లో ఆదివారం ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో కాంగ్రెస్ వాళ్లు దోచుకున్నంత ప్రజాధనాన్ని బ్రిటిష్ వాళ్లు కూడా దోచుకోలేదని, దోపిడీలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని 38వ డివిజన్ పరిధిలో 131, 132 బూత్ లో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో భూమిపై ఆకాశంపై కూడా తమ అక్రమాలను అవినీతిని వదిలిపెట్టలేదని విమర్శించారు. అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వం కోరుకుంటు న్నారన్నారు. రైతులకు రుణమాఫీ అంది స్తామని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 ప్రకటిస్తామని చెబుతూ మరోసారి రైతులను మోసం చేసే కుట్ర పన్నుతున్నారని అన్నారు. తాము ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరు కూడా మోడీకి తమ ఓటు అని తాము అడగక ముందే చెబుతున్నారని ఇందు కు నిదర్శనమే బిజెపి పార్టీ అవినీ తిరహిత పాలన అద్దం పడు తుందన్నారు. ప్రజలు మరోసారి ఎంపీగా అవకాశం ఇచ్చి ఆశీర్వదిం చండి అని ధర్మపురి అరవింద ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మె ల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పంచ రెడ్డి ప్రవళిక, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పపంచ దేశాల్లో ప్రజలకు సేవలందించడానికి బిజేపి ఇండియన్ పీపుల్ ఫోరం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రపంచ దేశాల్లో ప్రజలకు సేవలందించడానికి బిజేపి ఇండియన్ పీపుల్ ఫోరంను ప్రారంభించి సేవలందిస్తుందని దీని ద్వారా భారతదేశంకు చెందిన వివిధ వర్గాల ప్రజలు ఉపాధి కోసం వెళ్లి అక్కడ ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించి వారికి సహాయం అందించడానికి పనిచేస్తుందని ఇండియన్ పీపుల్ ఫోరం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఇ) అధ్యక్షులు జితెందర్ వైద్య అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బిజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇండియన్ పీపుల్ ఫోరంను కేవలం సేవ కోసమే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫోరంలో 21శాఖలు ఉన్నాయని అందులో ఒక శాఖ తెలంగాణకు సంబంధించి ఉందన్నారు. కోవిడ్ సమయంలో 8ప్రైవేట్ విమానాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. ఎంపి దర్మపురి అర్వింద్ మంచి సామాజిక సేవ చేసే ఉత్సాహం ఉన్న వ్యక్తి అని అన్నారు. అర్వింద్‌ని కొన్ని సంవత్సరాల నుండి దగ్గరగా చూస్తున్నానన్నారు. విదేశి పర్యటనలో ఆయన సేవ తత్పరత ఉంటుందని అందరు న్యూఇయర్ ఉత్సవాలు జరుపుతుంటే ఆయన విదేశాల్లో ఈ ఉత్సవాల్లో పాల్గొని వారికి ఉత్సాహ పరుస్తారని, అంతే కాకుండా వారితో చర్చించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. దేశంలో 543 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయని కాని నిజామాబాద్ ఎంపి అర్వింద్ విలక్షణ స్వభావం, సేవ గుణం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. లక్షల సంఖ్యలో నిజామాబాద్ ప్రజలు మద్యతరగతి వర్గానికి చెందని వారన్నారు. అందరు అర్వింద్ సేవ గురించి ఆలోచించాలన్నారు. నరేంద్ర మోది మీతో కలుస్తారని చెప్పడానికి అనేక కార్మిక వర్గాల వద్దకు వెల్లడం జరిగిందని అందులో తెలంగాణలోని కార్మిక వర్గం ఒకటని వారిని కలవడానికి వెళ్లినప్పుడు మోది వస్తున్నారని తెలిసాకా వారి ఆనందానికి అవదులు లేవన్నారు. మోది అంటే వారి మనసులో అపారమైన గౌరవం ఉందన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
సోమవారం ఏప్రిల్ 29,2024
హైదరాబాద్

# త్యాగమే సేవకు మాతృక.



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పుట్టుకతో త్యాగగుణం ఉంటే తప్ప సేవా గుణంలో రాణించలేమని ఇందూరు యువత సాయిబాబుకు అది జన్మతః వచ్చిన సుగుణమని ప్రముఖ న్యాయవాది జి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం లో జరిగిన మానవత్వానికి సత్కారం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మద్దుకూరి సాయిబాబు అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను సేవించడం అంటే సాక్షాత్తు భగవంతుని సేవ అని ఆ సేవలో తరిస్తుంటే సాయిబాబు ధన్యుడని ఆయన అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ సాయిబాబును సత్కరించడం అంటే మానవతా విలువలకు పట్టం కట్టడమేనని అందుకే హరిదా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆర్య సమాజ పరివ్రాజకులు ఆచార్య శ్రీశ్రీశ్రీ శ్రీధర్ ఆనంద భారతి స్వామీజీ మాట్లాడుతూ భారతదేశం సంస్కారాలకు వారసత్వంగా నిలిచిన వాళ్లదేనని, సేవాగుణంగాల సాయిబాబు నిజమైన భారతీయతకు వారసుడని అభినందించారు. ప్రముఖ కవి ఇందూరు అన్నమయ్య వీ నరసింహారెడ్డి మాట్లాడుతూ సాయిబాబాలోని కళా సాహిత్యం అతని సేవ గుణానికి మరింతగా రాటు దేల్చాయని ఆయన కలకాలం వర్ధిల్లాలని అభినందించారు. ఇందూర్ యువత అధ్యక్షుడు చిట్టిమిళ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎంతోమందిని సేవ వైపు నడిపించిన ఘనత సాయిబాబుదని కొనియాడారు. 101 అనాథ శవాలకు అంత్యక్రియలు వారి సంప్రదాయం అనుసరించి నిర్వహించిన సాయిబాబాను హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత మద్దుకూరి సాయిబాబా మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాను సేవా చేయడంలో ఉత్సాహంతో ముందుకు సాగుతున్నానని తన సమాజసేవ విజయానికి సమాజమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమిలా శర్మ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, సంజీవన్ రావు, కాసర్ల నరేష్ రావు, సుజాత రెడ్డి, మద్ది గంగాధర్, అన్యం పద్మజా రెడ్డి, రేణుక , బోడ హనుమాన్లు, జి నరసింహస్వామి, గంట్యాల ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. శివాని డాన్స్ అకాడమీ, నటరాజ నృత్యనికేతన్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు హరిదా రచయితల సంఘం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు చిరునామా కన్నా



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకుఅండగా నిలవబోతున్నాయనిటిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో శ్వాసగా సాగే నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ పెదకూరపాడు నియోజకవర్గంలో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు,గుంటూరు పశ్చిమలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు ఇళ్ళ పట్టాలు, 5 కోట్లతో అంబేద్కర్ భవనం,ముస్లిం మైనారిటీలకు షాదీఖానా,దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టారని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారని,సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజానాయకుడని, అందుకే ప్రజలు కన్నాకు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. సత్తెనపల్లిలో కన్నా గెలిస్తే 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని, నియోజకవర్గ ప్రజలు మే 13 జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కన్నాను, ఎంపీగా లావు శ్రీకృష్ణ దేవరాయలు అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి లేక సత్తెనపల్లి వెలవెలబోయిందని కన్నా లక్ష్మీ నారాయణ గెలుపుతో మళ్ళీ అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలుగు యువత కార్యదర్శి ఏకుల రాజశేఖర్ మాట్లాడుతూ సత్తెనపల్లిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలంతా కన్నాను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని

# భీమవరం 2 టౌన్ పరిధి లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా విస్తృత ప్రచారం....

**ప్రచారంలో పాల్గొన్న**
**భీమవరం నియోజకవర్గం కాంగ్రెస్ఎమ్మెల్యే అభ్యర్థి**
**అంకెం.సీతారామ్....!**
**విశేష స్పందన తో సాగిన కాంగ్రెస్ ప్రచారం....**



అక్షరవిజేత,భీమవరం : కేంద్రంలో అధికారం చేపట్టబోయే ఇండియా కూటమి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివారం ,భీమవరం అసెంబ్లీ అభ్యర్థి , అంకెం .సీతారామ్ భీమవరం లోని టూ టౌన్ పరిధిలో గల చిన్న మసీదు రోడ్లో ఇంటింటా ప్రచారం ఘనంగా నిర్వహించారు .ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోవు సంక్షేమ పథకాలు ప్రత్యేక హోదా అనేది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన తెలియజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగు చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్లాలి అన్నారు ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 8333 రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదని అన్నారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ కాంగ్రెస్ పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల .బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.



# 24వ డివిజన్ లో బీజేపీ గడపగడపకు ప్రచారం - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని 24వ డివిజన్ గాయత్రీ నగర్ లో బీజేపీ స్థానిక కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర, కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రీనగర్ లో 177,178, 179 బూత్ లో తిరుగుతూ గడప, గడపకు వెళ్లి కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ, కరపత్రాలు పంచుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ధన్పాల్ మాట్లాడుతు నరేంద్రమోదీ నాయక త్వంలో కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని, ఒక్క అవినీతి మచ్చకూడా లేకుండా, నిరంతరం దేశ అభివృద్ధి, సంక్షే మం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ ఇటలీ కాంగ్రెస్ నాయకులని నమ్మితే దేశాన్ని నట్టేటముంచి పోవడం ఖాయమని, తెలంగాణలో 6గ్యారంటీల 420 హామీలతో అధికారంలోకి వచ్చి, తెలంగాణ సొమ్మును రేవంత్ కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో కి రావడానికి దోచిపెడుతున్నారని, 60 ఏళ్ళు అవకాశం ఇస్తే ఈ దేశాన్ని దోసుకొని ఆగం చేసిన్రు అని ఇసారి పొరపాటున అవకాశం ఇస్తే ఈ దేశాన్ని పాకిస్థాన్ కో, ఆఫ్ఘనిస్తాన్ కో అమ్ముకొని పోతారని, దేశం సురక్షితంగా ఉండాలన్న, ఆర్థికంగా, సామజికంగా అన్ని రంగాలలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలన్నాని అన్నారు. మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్ బాగుంటాలంటే బిజెపికీ ఓటు వేయాలని, ఇటలీ సోనియా కుటుంబం బాగు కోసం కాంగ్రెస్ కు ఓటు వేస్తారో, కెసిఆర్ కుటుంబం బాగు కోసం బిఆర్ఎస్ కీ ఓటు వేస్తారో ప్రజలు ఆలోచన చేయాల న్నారు. ఇందూర్ అర్బన్లో అసెంబ్లీ ఎన్నికల కంటే అధిక్యం ఓట్లు పార్లమెంట్ లో వస్తాయని ఇందూర్ లో మరోసారి కాషాయజెండా ఎగరడం ఖాయం అని, తెలంగాణలో 10 సీట్లకు పైగ బిజెపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.

# ముల్కనూర్ లో ఘనంగా దుర్గమ్మ తల్లి విగ్రహా పున ప్రతిష్ట..



అక్షర విజేత:చిగురుమామిడి:
మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే అమ్మవారిగా పేరొందిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ దుర్గమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్టను ఆదివారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి చిమిరాల రామకృష్ణ చార్యులు,వంశీకృష్ణచార్యులు ఆలయంలో హోమ కార్యక్రమాలతోపాటు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య దుర్గమ్మ తల్లి విగ్రహాన్ని పున ప్రతిష్టించారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గొడ్డు గోదా సల్లంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పూర్తి శిథిలావస్థలో ఉన్న దుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామస్తులు దాదాపు 10లక్షల రూపాయల విరాళాలు అందించారని వారి సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతమైందన్నారు. సాయంత్రం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున ప్రతి గడప నుండి బోనాలు తీసుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పెసరి జమున రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి,తాజా మాజీసర్పంచ్ లు ముప్పిడి వెంకటనరసింహారెడ్డి,సన్నీల్ల వెంకటేష్, గోలి బాపురెడ్డి, బోయిని శ్రీనివాస్,మాజీఉపసర్పంచ్ పైడిపల్లి నరేష్, సాంబారి కొమురయ్య,బుర్ర తిరుపతి,సాంబారి బాబు,బరిగేల సదానందం,తేలుకుంట ఆంజనేయులు,కయ్యం సారంగం, కయ్యం కనకయ్య,కయ్యం మల్లయ్య,కయ్యం వీరయ్య, ముప్పిడి రాజిరెడ్డి,మారెళ్ళ కొమరయ్య, కయ్యం తిరుపతి పటేల్, గుండా శ్రీకాంత్ పటేల్, కయ్యం శ్రీనివాస్ పటేల్,రమేష్, కయ్యం సురేష్ పటేల్ పలు కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన నవాబ్ పేట మండలానికి చెందిన మాజీ సర్పంచులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల అసెంబ్లీ నవాబుపేట్ మండలం వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మూకుమ్మడిగా రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, అలాగే మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి , రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బిజెపిలో చేరిన సర్పంచులు రత్నం గేట్ వనంపల్లి గ్రామం, రామచంద్రయ్య కడిచెర్ల, అంజయ్య మాదారం, నరసింహారెడ్డి పూలపల్లి , సుధాకర్ రెడ్డ కేశవ పల్లి , సుభాన్ రెడ్డి మూలమాడ , చంద్ర శేఖర్ రెడ్డి వట్టిమీనం పల్లి, తదితరులు బిజెపి పార్టీ లో చేరారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, అసెంబ్లీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రమాద బీమా చెక్కు అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండల కేంద్రానికి చెందిన పార్దే పోశెట్టికి మంజూరైన రూ.9,04,845/- రూపాయల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఇటీవల పోశెట్టి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య లక్ష్మికి బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు చెక్కును స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ప్రతి ఒక్కరు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థిక భరోసా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యమాగంటి లింగాగౌడ్, పట్టణ అధ్యక్షుడు సాగర్ యాదవ్, మేనేజర్ గుజరాతి మోహన్, అడ్వైజర్ అంజయ్య, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.


STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

# అనుపాలెంలో వైసిపి నుండి టీడీపీలోకి వలసలు



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
పల్నాడు జిల్లా,రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామం నుండి కరుడు కట్టిన వైసీపీ నాయకులు వైసిపి విధానాలు నచ్చక సత్తెనపల్లి నియోజక వర్గం టిడిపి అభ్యర్థి,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆద్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారని గ్రామ టిడిపి అధ్యక్షుడు గంజి శ్రీనివాస యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో పనిచేసి సత్తనపల్లి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కన్నా లక్ష్మీనారాయణ వంటి సమర్థుడు నియోజవర్గానికి అవసరమని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ పతనం ప్రారంభమైందని, టిడిపి గాలి వీస్తుందని, మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలోతోట ఉదయ్ చందర్, అంచుల బాల సైదులు, ఆలా బ్రహ్మయ్య, పుల్లయ్య, చలపతి, మిరియాల శివుడు, అంచులు విజయ్ శేఖర్, అంచుల వాసు తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

# గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి




అక్షర విజేత గజ్వేల్ :-
వర్గల్ : అమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారంవర్గల్ మండలం నెంటూర్ గ్రామానికి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మరియు ప్రతాపరెడ్డి కొట్టాల యాదగిరి హాజరు అయి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి మాట్లాడుతు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వంలో గుళ్ళు దేవాలయాలు అభివృద్ధి చెందినాయి అని శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఎలా నైతే దేవాలయాలు అభివృద్ధి చెందినయో అలనే కెసిఆర్ హయంలో దేవాలయాల నిర్మాణం జరిగింది అని అన్నారు కెసిఆర్ ని అందరు ఆదరించాలి అని కోరారు.

# భాష్యం ప్రవీణ్ సమక్షంలో టిడిపిలో చేరిన సర్పంచ్ జగన్



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
బెల్లంకొండ మండలంగంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు వైసీపీని వీడి సర్పంచ్ ఆసుల జగన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి కూటమిలో చేరారు. పార్టీ కండువా కప్పి తెలుగుదేశం జనసేన ఉమ్మడి కూటమిలోకి ఆహ్వానించిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్, జనసేన ఇంచార్జ్ యర్రంశెట్టి రామకృష్ణ.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన వల్ల రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని కరెంటు చార్జీలు బస్సు చార్జీలు పెంచి సామాన్యుడు నెత్తిన భారం వేసారని విమర్శించారు భవనిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇసుక మాసి మాఫియా రేషన్ మాఫియా మట్టి మాఫియా నియోజకవర్గంలో పెరిగిపోయాయని నిరుద్యోగం తాండవిస్తుందని విమర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 'భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి... "ఆర్యవైశ్యుల, వర్తకుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్





అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జరిగిన ఆర్యవైశ్యుల, వర్తకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన జరగడం, నూతనంగా ఏర్పడిన పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరంను కేంద్రంగా తీసుకు రావడం జరిగిందన్నారు. తాను జిల్లా కేంద్రం కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసాను అంటే దానికి కారణం భీమవరం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ఆశతోనే అని అన్నారు. అంతేకాకుండా ఈ 58 నెలల కాలంలో భీమవరం పట్టణాన్ని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయడంలో విజయం సాధించామని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్ల వరకు పెంచి త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా 2053 సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అమృత పథకం మూడో విడత 48 కోట్ల నిధులను మంజూరు చేయించి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్ ను నిర్మించడం జరిగిందన్నారు. ఇదే బాటలో రాబోయే రోజుల్లో కొడవల్లి రైల్వే గేట్ వద్ద, బైపాస్ రైల్వే గేట్ వద్ద, నరసింహపురం రైల్వే గేట్ వద్ద, వీరవాసరం రైల్వే గేట్ వద్ద కూడా అండర్ టన్నెల్స్ ను నిర్మించడానికి గతంలోనే ప్రతిపాదన చేశానని, తన ప్రతిపాదనలకు స్పందించిన రైల్వే అధికారులు ఇటీవలే వాటి నిర్మాణానికి సంబంధించి ఇన్స్పెక్షన్ కూడా చేయడం జరిగింది అన్నారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యనమదుర్రు డ్రైన్ పై గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న ఫుట్ పాత్ బ్రిడ్జి ప్రక్కన మరో ఫుట్పాత్ బ్రిడ్జిని నిర్మించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఆమోదం తెలిపారని అన్నారు. ఇదే డ్రైన్ పై నిరుపయోగంగా ఉన్న మూడు వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణ నిమిత్తం 38 కోట్ల నిధులను మంజూరు చేయించడం కూడా జరిగిందని, టెండర్ ప్రక్రియ కూడా జరిగిందన్నారు. ఇలా భీమవరం పట్టణాన్నే కాకుండా మొత్తం నియోజకవర్గాన్ని కూడా ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు, అదే మాదిరిగా తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న మరిన్ని సంక్షేమ పథకాలు కూడా అమలౌతాయని, అదే మాదిరిగా అభివృద్ధి కూడా పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో మరోసారి తనను, ఎంపీగా పోటీలో ఉన్న గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరి జగదీష్, మానేపల్లి నాగన్న బాబు, కురిసేటి కాశి, వబిలి శెట్టి వెంకటేశ్వరరావు, అగర్వాల్, తట్టవర్తి నారాయణ, వబిలి శెట్టి పార్థసారథి, కురిసేటి సత్యనారాయణ, పెరుమాళ్ళ సత్తిబాబు, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, కొప్పర్తి జనార్ధన్,బొర్రా వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఇక భీమవరం స్మార్ట్ సిటీయే.....

**జిల్లా కేంద్రం కు 2000 కోట్ల నిధులు కేటాయిస్తూ మేనిఫెస్టో....**
**గ్యాస్ బండకు వంద రూపాయలు ఎగ్గొట్టిన చంద్రబాబు మూడు బండ్లు ఇస్తారంట...**
**చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు...**
**ముఖ్యమంత్రి జగన్ మాట ఇస్తే మడం తిప్పరు..**
**మేనిఫెస్టో పై ప్రజల హర్షం**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**




అక్షరవిజేత,భీమవరం:
రాష్ట్ర ప్రజలు ఎప్పుడా అని ఎదురుచూసిన వైసిపి మేనిఫెస్టో విడుదలతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ 58 నెలల కాలంలో అమలు చేసిన నవరత్నాలతో పాటుగా మరికొన్ని సంక్షేమ పథకాలను జోడిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక మాట ఇస్తే దానికి కట్టుబడి పని చేస్తారని, ఈ 58 నెలల పరిపాలన ప్రజలకు నిరూపించిందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేసే ఎన్నికల మేనిఫెస్టో పై ప్రజలు ఎదురు చూశారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి జిల్లా కేంద్రాన్ని 2000 కోట్ల నిధులతో స్మార్ట్ సిటీగా తయారు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు అన్నారు. భీమవరం జిల్లా కేంద్రం కావడంతో భీమవరం రాబోయే రోజుల్లో స్మార్ట్ సిటీగా తయారవుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మీకు మంత్రి పదవి కావాలా, జిల్లా కేంద్రం కావాలా అని అడిగితే తాను జిల్లా కేంద్రం కోసం మంత్రి పదవిని త్యాగం చేశానని ఆయన స్పష్టం చేశారు. తన త్యాగం వల్ల రాబోయే రోజుల్లో భీమవరం నియోజకవర్గ ప్రజలకు త్యాగ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, రైతులకు మరింత మేలు జరిగేలా చూడటం, మహిళలు ఆర్థికంగా బలోపేతమై కుటుంబాలకు ఆసరాగా నిలబడటం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం లాంటి అనేక అంశాలను మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో 99 శాతం హామీలను అమలు చేసి రాజకీయాల్లో విశ్వసనీయతను తిరిగి నెలకొల్పారని అన్నారు. అంతేకాకుండా ఆనాడు ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. అయితే 2014లో చంద్రబాబు అటు బిజెపితో, ఇటు జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి 600 కి పైగానే హామీలను ఇచ్చారని అన్నారు. కానీ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో 2019లో ప్రజలు 23 సీట్లకే చంద్రబాబును పరిమితం చేశారని గుర్తు చేశారు. అయితే తన మోసాన్ని ప్రజలు మరిచిపోయారని భావిస్తున్న చంద్రబాబు మరోసారి హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అర్జెంటుగా ముఖ్యమంత్రి సీటును దక్కించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆనాడు ప్రతినెల గ్యాస్ బండకు వంద రూపాయలు సబ్సిడీ ఇస్తానని హామీ ఇచ్చి ఎగ్గొట్టిన చంద్రబాబు, నేడు ఏడాదికి మూడు గ్యాస్ బండలు ఇస్తానని హామీ ఇస్తున్నారని ఎవరైనా ఆయన హామీలను నమ్ముతారా అని ప్రశ్నించారు. ప్రజలు ఒకవేళ చంద్రబాబు ఆయన కూటమి ఇస్తున్న హామీలను నమ్మితే ఆ తర్వాత విచారించవలసిన పరిస్థితులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలోకి రావడానికి నెరవేరని హామీలు ఇస్తున్నారని సైకిల్ ఉంటే మోటార్ సైకిల్, మోటార్ సైకిల్ ఉంటే కారు, కారు ఉంటే హెలికాప్టర్, మట్టి గాజులు ఉంటే బంగారు గాజులు ఇలా అనేక హామీలను ఇస్తారని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ముఖ్యంగా విద్య, వైద్యం, రైతులకు మరింత మేలు జరిగేలా చూడటం, మహిళలు ఆర్థికంగా బలోపేతమై కుటుంబాలకు ఆసరాగా నిలబడటం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం లాంటి అనేక అంశాలను మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందన్నారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో 99 శాతం హామీలను అమలు చేసి రాజకీయాల్లో విశ్వసనీయతను తిరిగి నెలకొల్పారని అన్నారు. అంతేకాకుండా ఆనాడు ఎన్నికలలో ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అన్నారు. అయితే 2014లో చంద్రబాబు అటు బిజెపితో, ఇటు జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి 600 కి పైగానే హామీలను ఇచ్చారని అన్నారు. కానీ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడంతో 2019లో ప్రజలు 23 సీట్లకే చంద్రబాబును పరిమితం చేశారని గుర్తు చేశారు. అయితే తన మోసాన్ని ప్రజలు మరిచిపోయారని భావిస్తున్న చంద్రబాబు మరోసారి హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అర్జెంటుగా ముఖ్యమంత్రి సీటును దక్కించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఆనాడు ప్రతినెల గ్యాస్ బండకు వంద రూపాయలు సబ్సిడీ ఇస్తానని హామీ ఇచ్చి ఎగ్గొట్టిన చంద్రబాబు, నేడు ఏడాదికి మూడు గ్యాస్ బండలు ఇస్తానని హామీ ఇస్తున్నారని ఎవరైనా ఆయన హామీలను నమ్ముతారా అని ప్రశ్నించారు. ప్రజలు ఒకవేళ చంద్రబాబు ఆయన కూటమి ఇస్తున్న హామీలను నమ్మితే ఆ తర్వాత విచారించవలసిన పరిస్థితులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలోకి రావడానికి నెరవేరని హామీలు ఇస్తున్నారని సైకిల్ ఉంటే మోటార్ సైకిల్, మోటార్ సైకిల్ ఉంటే కారు, కారు ఉంటే హెలికాప్టర్, మట్టి గాజులు ఉంటే బంగారు గాజులు ఇలా అనేక హామీలను ఇస్తారని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు..

# బండి సంజయ్ కుమార్ కి రుణపడి ఉంటాం.
## ఎంపీ చొరవతో ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు.
## కృతజ్ఞతలు తెలియజేసిన ఇందుర్తి ,గాగిరెడ్డిపల్లి, నవాబుపేట గ్రామ ప్రజలు.





అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి నుండి గాగిరెడ్డిపల్లె వరకు ఇందుర్తి నుండి హుస్నాబాద్ వరకు 39 కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చొరవతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు ఆదివారం రోజున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించి ఆయా గ్రామస్తులు, బాటసారులతో మాట్లాడుతూ ఇందుర్తి నుండి గాగిరెడ్డిపల్లి, నవాబుపేట మీదుగా హుస్నాబాద్ వెళ్లాలంటే రోడ్డు మార్గం గతంలో చాలా నరకప్రాయంగా ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు బాటసారులు సమస్యను బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ల ద్వారా ఎంపీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే రోడ్డు నిర్మాణానికి 39 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ నిధులతో పనులు ప్రారంభించిన కొద్ది నెలల తర్వాత సంబంధిత ఏజెన్సీలకు కేంద్రం నుండి వచ్చిన నిధులను విడుదల చేయడంలేదన్నారు.తెలంగాణ ప్రభుత్వం రోడ్డు పనులను వేగవంతం చేయకుండా వాటి నిధులను పక్కదారి పట్టించిన కారణంగా రోడ్డు నిర్మాణం పనులు రెండు నెలలుగా ఆగిపోయినాయని రోడ్డు పనులను నిర్లక్ష్యం చేయడంతో బాటసారులు వాహన దారులకు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి ఏజెన్సీ వారితో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టాలని సూచించడంతో నేడు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని వారు అన్నారు.ఈ సందర్భంగా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలుపుతూ వారి మా సంపూర్ణ మద్దతు అని తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు గుల్ల రాజు, ఎన్నమ్ సంతోష్,గుల్ల వెంకటేశం, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గుల్ల సాయి,బుర్ర రాము,కుంభం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# 5 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు కష్టాలు, కన్నీళ్ళే మిగిలాయి.

**-అడ్రస్,ఆఫీస్ లేని పసుపు బోర్డు ఎక్కడా అరవింద్**

**-రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బిజేపీ లు హామీల అమలులో విఫలమయ్యాయిట్క**

**-హమీల అమలు కోసం మీ పక్షాన నిలబడి ప్రశ్నించే బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి ని గెలిపించండి**





అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలో, మోర్తాడ్ మండలలో బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, లోక్సభ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి ఆదివారం రోజున పలు మండల కేంద్రాల్లో, పలు గ్రామాలలో ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక అలవి కానీ హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది కానీ 5 నెలల పాలనలోనే ప్రజలకు కష్టాలు కన్నీళ్లు మిగిలాయని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మాది ప్రజాపాలన ,మార్పు కోసం అంటూనే కరెంట్ కోతల్లో,త్రాగు,సాగు నీరు అందించడంలో,కాలిపోతున్న మోటార్లతో అనేక అంశాలలో కాంగ్రెస్ మార్పులు తీసుకొచ్చింది అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 100 రోజుల గడువు దాటి 140 రోజులు అయినా ఎందుకు హామీలు అమలు చేయడం లేదని వేముల ప్రశ్నించారు.ఎంపీ ఎన్నికల సమయంలోనే ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ఎన్నికలు అయిపోయాక పట్టించుకోరని అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలా రైతన్నలు, ప్రజలు,మహిళలు,యువత ఆలోచించాలని కోరారు.కావున ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాలని కోరారు. అప్పుడే ఇచ్చిన హామీలు నెరవేర్చలన్న భయం వారికి కలుగుతదని ఎమ్మెల్యే అన్నారు. 5 రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని మాటిచ్చిన అరవింద్ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి పసుపు బోర్డు తేలేదు. అలాంటి వ్యక్తికి ఈ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలో ఆలోచన చేయాలని ప్రశాంత్ రెడ్డి కోరారు. ఇప్పుడేమో పసుపు బోర్డు సాధించానని చెబుతున్న అరవింద్ పసుపు బోర్డు సాధిస్తే ఆఫీస్ మెయిన్ దర్వాజ ఎక్కడ? ఆఫీస్ ఎక్కడ? ఆ ఆఫీస్ లో నీకుర్చీ లేదా నా కుర్చీ చూపిస్తావా అని ప్రశ్నించారు. పసుపు పంట భారీగా సాగు తగ్గడం వల్లనే ధర ఈసారి పెరిగిందని, ఇందులో బీజేపీ ఘనకార్యం ఏమి లేదన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉండి ఏ నాడు ఇక్కడ ప్రాంత ప్రజల మంచి చెడుకు రాలేదు. అరవింద్ ఎంపీ గా ఉన్న 5 ఏండ్లలో అభివృద్ధి పనులకు ఏ గ్రామానికి ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ 40 ఏండ్లుగా రాజకీయ జీవితంలో 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ప్రజల మధ్యనే ఉన్నాడు. ఎప్పుడు ఎవరికి ఎం అవసరం వచ్చిన ముందుంటాడు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా చేసిన అనుభవం కూడా ఉందన్నారు. ఈ ఎంపీ ఎన్నికలు మీ కోసం వచ్చాయి కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలి లేకుంటే ప్రజలు తిరస్కరిస్తారు అనే భయం వారిలో కలగాలి. కావున మీ ఓటును బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డికి వేసి నాకు తోడుగా ఆయనను ఇవ్వండి. కాంగ్రెస్, బిజెపి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున ఇద్దరం పోరాడుతాము అని ఎమ్మెల్యే అన్నారు. కెఆర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఈ ప్రాంతం కేసీఆర్ వెంట నడిచింది కేసీఆర్ గారు రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా వచ్చిన తెలంగాణను అనేక రంగాల్లో దేశంలో అగ్రగామిగా ఉంచాడు. దేశంలో ఎక్కడికి వెళ్లిన తెలంగాణ గురించి గొప్పగా చెబుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే మళ్ళీ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మంట గలుపుతుంది అన్నారు. కేసీఆర్ కు తెలంగాణ పై ఉన్న ప్రేమ కాంగ్రెస్ కు బిజేపీ కి లేదన్నారు. నేను పార్లమెంట్ లో పసుపు బోర్డు ఏర్పాటు పై ప్రశిస్తే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అలాంటి ఆలోచన లేదని సమాధానం ఇచ్చారు. అందుకే నేను పసుపు బోర్డు పై ప్రవేట్ బిల్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టానని, తెలంగాణ ఆత్మ గౌరవం నిలబడాలంటే ఈ ఎన్నికలో కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను ఓడించండి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన నవాబ్ పేట మండలానికి చెందిన మాజీ సర్పంచులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల అసెంబ్లీ నవాబుపేట్ మండలం వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మూకుమ్మడిగా రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, అలాగే మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి , రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బిజెపిలో చేరిన సర్పంచులు రత్నం గేట్ వనంపల్లి గ్రామం, రామచంద్రయ్య కడిచెర్ల, అంజయ్య మాదారం, నరసింహారెడ్డి పూలపల్లి , సుధాకర్ రెడ్డ కేశవ పల్లి , సుభాన్ రెడ్డి మూలమాడ , చంద్ర శేఖర్ రెడ్డి వట్టిమీనం పల్లి, తదితరులు బిజెపి పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, అసెంబ్లీ నాయకులు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి, ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సంఘం బహరైన్ మాజీ అధ్యక్షులు సామ చిన్న రాజారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంగం హాజీ అలాల్, అశోక్, చింతకుంట భాస్కర్, మలాల్ తిరుపతి, సుద్దపల్లి చిన్నయ్య, గాదేపల్లి సాయిరాం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రచార సభ ముగిసిన అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, వారికి సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 45వ డివిజన్ లో బీజేపి నాయకుల ప్రచారం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని 45 డివిజన్ లో బొబ్బిలి వేణు ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ ధర్మపురి అరవింద్ ని గెలిపించడానికి గడప గడపకు ప్రచారము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెండి సదానంద్, బొబ్బిలి భూమరెడ్డి, అజయ్, బొబ్బిలి మహేష్ , బొబ్బిలి బిట్టు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



విజేత

సోమవారం ఏప్రిల్ 29,2024

హైదరాబాద్

STAY CONNECTED

అక్షర విజేత NEWS

నిజం నిర్భయం నిష్పక్షం



SUBSCRIBE ENABLE NOTIFICATION




## వైభవంగా చల ప్రతిష్ట మహోత్సవం



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

పట్టణంలోని సాయిరాం పుర కాలనీలోని భక్తఆంజనేయ స్వామి దేవాలయం లో సీతా రామచంద్ర మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న  శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు . ఈ కార్యక్రమం లో భాగంగా పుణ్యాహవాచనం, , గణపతి పూజ, సర్వతో భద్ర మండల, యోగిని, వాస్తు, నవగ్రహ, కలష స్థాపన మరియు జల, పుష్ప, దాన్య, శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హోమాలు,సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ, ప్రశాంత్, కిరణ్ కంచె కుమార స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ, రాజేంద్ర ప్రసాద్, ప్రభు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## మజ్లీస్ నేతలతో బీఆర్ఎస్ నేతల భేటీ

అక్షర విజేత,
నిజామాబాద్ ప్రతినిధి :



లోక్ సభ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలంటూ బిఆర్యస్ నేతలు మజ్లీస్ నేతలను కోరారు. ఈ మేరకు శనివారం రాత్రి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ తో కలిసి ఆ పార్టీ నగర అధ్యక్షుడు షకీల్ ఇంటికి వెళ్లారు. పదేళ్లుగా మిత్రపక్షంగా ఉన్నామని గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ మద్దతు ఇచ్చారని బాజిరెడ్డి ప్రస్తావించారు. లోక్ సభ ఎన్నికల్లోనూ తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. అధినేత హాసద్ ఆదేశాల మేరకే తాము ఇక్కడ పనిచేస్తామని షకీల్, తదితరులు స్పష్టం చేశారు. వారితో తమకు ఓ మాట చెప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో షకీల్, డిప్యూటి మేయర్ ఇద్రిస్ ఖాన్, షేబాజ్ అహ్మద్, మొహ్మద్ మునవర్ అలీ, ఏజాజ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన మందాడే రాజన్న ఇల్లు రెండు రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలి కాలి బుడిదయింది.

ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కాలిబూడిదైన ఇంటిని పరిశీలించి, రాజన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.

ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని స్థానిక ఎమ్మార్వో తెలిపారు. కోట గుండయ్య, గౌత్రే గణపతి, తాక్రే వెంకటి, తదితరులు షాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బషీర్ ఖురేషి

## - కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ

అక్షర విజేత పటాన్చెరు

పటాన్ చెరు నియోజకవర్గం, అమీన్ పూర్ మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అమీన్ పూర్ మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ మెంబెర్, కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎం.ఏ.బషీర్ ఖురేషి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి కొండా సురేఖ, సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డిల సమక్షంలో బషీర్ ఖురేషి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బషీర్ ఖురేషికి మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బషీర్ ఖురేషి మాట్లాడుతూ... ఎంపీ ఎలక్షన్ లో ప్రచారంలో భాగంగా కిష్టారెడ్డిపేట గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎంపీ ఎన్నికల్లో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు విజయానికి కార్యకర్తలు అందరితో కలిసి కష్టపడి పనిచేస్తామని తెలిపారు. దేశం మొత్తం కాంగ్రెస్ శ్రేణులకు, పేద బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా బషీర్ ఖురిషి తో పాటు కె.లోకేష్, అబ్దుల్ వాసే, మురళి, రమేష్, మహేందర్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మండలంలో కాంగ్రెస్ ప్రచారం

### మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజార్టీతో  గెలిపించాలి : కొండ సురేఖ, నిర్మల జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత పటాన్చెరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పటాన్ చెరు నియోజకవర్గం లోని అమీన్ పూర్ మండలంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గారికి మద్దతుగా కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహించిన ప్రచార ర్యాలీకి ముఖ్య అతిథులుగా



మంత్రివర్యులు కొండ సురేఖ గారు, డిసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారు పాల్గొని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజార్టీతో  గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ గ్రామ ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్ గారు వారి బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి వలసలు

అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

పార్లమెంట్ ఎన్నికల సమయంలో కెసిఆర్ ఇలాకా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఒకవైపు జోరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రచారం చేస్తుండగా మరొకవైపు వరదరాజుపూర్ బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక అయ్యారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి సమక్షంలో మర్కుక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ అధ్యక్షతన వరదరాజ్ పూర్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగో వార్డ్ సభ్యుడు సాధమైన కైలాసం మరియు సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఇతర 30 మంది కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నర్సారెడ్డి సమక్షంలో కార్యకర్తలు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మరియు మండలంలో మునుపటి కంటే కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ ఏ లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరదరాజ్ పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిష్టయ్య యువజన అధ్యక్షుడు అంతని ప్రభాకర్ రెడ్డమైన రాములు ,చిల్లక్షంద్రం ,మీసాల చంద్రం, కొండ వెంకటేష్ ,బోళ్ల ప్రభాకర్, మూర కనకయ్య ,అతని కిష్టయ్య ,గొడుగు కోటయ్య, వల్లపు ముత్యాలు, వల్లపు శ్రీను



బొల్లారం ,రవి మీసాల మధు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## గుమ్మడిదల మండలంలో భారీ బైక్ ర్యాలీ

## ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

### ఎంపీ అభ్యర్థి నీలం మధును ఆశీర్వదించాలని కోరిన : నిర్మల జగ్గారెడ్డి, కాట శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత పటాన్చెరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పటాన్ చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మండలంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గారికి మద్దతుగా అన్నారం గ్రామం నుండి గుమ్మడిదల గ్రామం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ లో డిసీసీ



అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.